


16 లో..

## అభివృద్ధి పనుల్లో ప్రజలు భాగస్వాములు కావాలి : కలెక్టర్ హనుమంతరావు


# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 05, జనవరి 2025 16 పేజీలు





2 లో..

## ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్స్‌లో...

# పేలిన బాంబు

### ఒకరు మృతి, పలువురికి గాయాలు

**యాదగిరిగుట్ట జనవరి 4 ప్రభాతవార్త:** యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు గ్రామంలోని ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్స్ లో బాంబు పెరగడంతో సుమారు 8 కిలోమీటర్ల వరకు వినిపించిన భారీ పేలుడు శబ్దాలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ గ్రామస్తులు. ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్స్ లో బాంబు పేలడంతో అ విభాగంలో పనిచేస్తున్న నలుగురిలో బచ్చన్నపేట గ్రామానికి చెందిన ఎం. కనకయ్య అనే కార్మికుడు మృతి చెందాడు. ప్రకాష్ .నర్సింలు .వేణుగోపాల్ అనే ముగ్గురు కార్మికులకు స్వల్ప గాయాలు కాగా భువనగిరి ఏరియా ఆసుపత్రిలో చికిత్స నిర్వహించారు వీరిలో ప్రకాష్ అనే కార్మికునికి చర్మం భారీగా కాలిపోవడంతో ప్రత్యేక చికిత్స నిమిత్తం యశోద ఆస్పత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తున్నట్టుగా తెలిపారు.ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్స్ డైరెక్టర్ ఆపరేషన్ దుర్గాప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం:పెద్ద కందుకూరు ఎక్స్ ప్లోజివ్స్ లో ఉదయం 9:40నిమిషాల నుంచి 9:50 నిమిషాల మధ్యలో బాంబు పేలడంతో ఆ సమయంలో బిల్డింగ్ లో ఉన్న నలుగురు కార్మికులలో ఒకరు మృతి చెందగా మిగతా ముగ్గురు కార్మికులకు స్వల్ప గాయాలు అయినట్లుగా తెలిపారు.

**సుమారు 8 కిలోమీటర్ల వరకు వినిపించిన భారీ పేలుడు శబ్దాలు**

**భారీ శబ్దాలతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ గ్రామస్తులు**

## కమ్ముకుంటున్న..

# మంచు

**మంచు ప్రభావంతో రాకపోకలకు ఇబ్బంది**

**మళ్లీ పెరిగిన చలి**

**పడిపోయిన పగటి ఉష్ణోగ్రతలు**

**జాగ్రత్తలు తీసుకుంటున్న జనం**

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

ఒకవైపు చలి మరోవైపు మంచు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తుంది. గత రెండు మూడు రోజులుగా చలి తీవ్రత పెరిగింది. దీనికి తోడు మంచు కమ్ముకుంటుంది. ఉదయం 10 గంటల వరకు మంచు ప్రభావం ఉంటుంది. దీంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. దగ్గరికి వచ్చేంతవరకు వాహనాలు కనిపించని పరిస్థితి నెలకొంది. ప్రధాన రహదారులపై వాహనాలపై ప్రయాణించాలంటే వాహన చోదకులు భయాందోళనకు గురవుతున్నారు.

వివరాలు 2 లో..






2 లో..

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు

# చర్యలు తీసుకోవాలి

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శనివారం హైదరాబాద్ నుండి రవాణా శాఖ ప్రత్యేక కార్యదర్శి వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రతా ప్రమాణాలు, మాసో త్స వాలు నిర్వహణ తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత మాసోత్స వాలను విజయవంతంగా నిర్వహించాలని మంత్రి తెలిపారు. రోడ్డు భద్రత, ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని ఈ నెల మొత్తం రహదారి భద్రతా మాసోత్స వాలు నిర్వహిస్తున్నట్లు

**అవగాహన పెంపొందించాలి**

**మండల, కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించాలి**

**రహదారి భద్రతపై పోటీ పరీక్షలు నిర్వహించాలి**

**వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్**

## ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్స్‌లో పేలిన బాంబు

(మొదటి పేజీ తరువాయి..)





పేలుడుకు గల కారణాలు ఎక్స్ ప్లోజివ్ వేమెంట్ చేస్తుండగా పేలుడు జరగడంతో పక్కనే ఉన్న మూడు రూముల వరకు మంటలు వ్యాపించి భారీగా పేలుడు జరిగి ఉంటుందని తెలిపారు. పేలుడు జరిగిన విభాగంలో మొత్తం 16 మంది కార్మికుల పనిచేస్తూ ఉండగా వీరిలో 12 మంది కార్మికులు వారి పని పూర్తి చేసుకుని బయటికి వెళ్లినట్టుగా తెలిపారు అదే సమయంలో మిగిలిన నలుగురు కార్మికులు వారి పని పూర్తి చేసే క్రమంలో పేలుడు జరిగి ఉంటుందని తెలిపారు. కంపెనీవారు కార్మిక నాయకులతో చర్చించి మృతుడి కుటుంబానికి గాయపడిన కార్మికులకు ఏ విధమైన సహాయం చేయాలో మాట్లాడి తప్పకుండా సహాయం చేస్తామన్నారు.. ఈ విభాగంలో గతంలో ప్రెస్సింగ్ చేసే క్రమంలో పేలుడు సంభవించింది అన్ని తిరిగి ఇప్పుడు అదే విభాగంలో వేమెంట్ చేస్తున్న క్రమంలో పేలుడు సంభవించినట్లుగా తెలిపారు. ఈ బిల్డింగ్ లో పి ఆర్ డి సి లో ఒక భాగమైన ఎక్స్ ప్లోజివ్ బర్నింగ్ కాంపోజిషన్ తయారవుతుందని ఈ ఎక్స్ ప్లోజివ్ లక్షణం బర్నింగ్ కావడంతో బిల్డింగ్ రూఫ్ లేచిపోవడంతో పేలుడు శబ్దాలు ఎక్కువగా వచ్చినట్లు తెలిపారు.. ఇక్కడ తయారుచేసిన ప్రొడక్ట్ ని ఐ ఆర్ ఫ్లేర్స్ గా పిలుస్తారు ఈ ప్రొడక్ట్ ని ఇండియన్ ఎయిర్ ఫోర్స్ కి ఆర్డర్ పై సప్లై చేస్తున్నట్టుగా తెలిపారు.. పేలుడు జరిగిన విభాగంలో ఈ ప్రొడక్ట్ 50 నుంచి 100 కిలోల వరకుఎక్స్ ప్లోజివ్ బర్నింగ్ కాంపోజిషన్ ఉండవచ్చు అని తెలిపారు.. ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఎక్స్‌ప్లోజివ్స్ కంపెనీలో జరిగిన పేలుడు ప్రాంతాన్ని కి చేరుకొని పరిశీలించారు. ప్రమాదం జరగడానికి గల కారణాలను పరిశ్రమలో ఉన్న అధికారులను అడిగి తెలుసుకున్నారు. గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితి పట్ల ఆరా తీశారు. ప్రమాదాలు జరుగుతున్నా యాజమాన్యాలు పట్టించుకోవడం లేదని, ఘటనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. అనంతరం భువనగిరి ఏరియా ఆస్పత్రిలో చనిపోయిన కనకయ్య మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులనీ పరామర్శించారు. అనంతరం అదే భువనగిరిలో కస్తూరి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి ప్రమాదం ఎలా జరిగిందో అడిగి తెలుసుకున్నారు.రియాక్టర్ పేలిన ప్రదేశాన్ని పరిశీలించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వవిప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పెద్ద కందుకూర్ లో ఉన్న ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్ లో రియాక్టర్ పేలిన ప్రదేశాన్ని పరిశీలించారు. రియాక్టర్ పేలడం చాలా బాధాకరమని, ప్రమాదంలో మరణించిన కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించి వారికి నష్టపరిహారం చెల్లించే విధంగా యాజమాన్యం కృషి చేయాలని సూచించారు

## కమ్ముకుంటున్న మంచు

(మొదటి పేజీ తరువాయి..)

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా మంచు దుప్పటి కప్పుకుంటుంది. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ప్రజలు చలికి మంచుకు గజగజ వణుకుతున్నారు. రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. పగటిపూట సాధారణ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఈ క్రమంలో చలి పెరిగి ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. ఉదయం 9 గంటల తర్వాతే బయటికి వెళ్తున్నారు. పనులు చూసుకొని తిరిగి సాయంత్రం 6 గంటల వరకు ఇంటి ముఖం పడుతున్నారు. చలికి, మంచుకు వాహనాలను నడపలేని పరిస్థితి నెలకొంది. చాలా ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి ఐదు డిగ్రీ ల సెల్సియస్ వరకు తక్కువగా నమోదవుతున్నాయి. అల్పపీడన ప్రభావము తొలగిపోవడంతో చలి పెరిగిందని వాతావరణ శాఖ అధికారులు అంటున్నారు. ఈనెల మూడున నల్లగొండ జిల్లాలో గరిష్ట ఉష్ణోగ్రత 27.5 డిగ్రీల సెల్సియస్ కనిష్ట ఉష్ణోగ్రత 17.0 డిగ్రీల సెల్సియస్ నమోదయింది. సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలో సైతం ఉష్ణోగ్రతలు అంతంతమాత్రంగానే నమోదు అవుతున్నాయి. మంచు కారణంగా వాహన చోదకులు లైట్లు వేసుకొని డ్రైవింగ్ చేసుకుంటూ వెళ్తున్నారు. మంచు ప్రభావము తొలిగేంతవరకు వాహనాల లైట్లు వేసి డ్రైవింగ్ చేయక తప్పడం లేదు. జాతీయ రహదారిపై ప్రయాణము ఆందోళన కలిగిస్తుంది. జాతీయ రహదారిపై పెద్ద సంఖ్యలో వాహనాలు ప్రయాణిస్తుంటాయి. హైదరాబాదు నుండి విజయవాడ, హైదరాబాదు నుండి నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలకు ఎన్నో వాహనాలు ప్రయాణిస్తుంటాయి. మంచుతో అత్యంత జాగ్రత్తగా వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఎంత మాత్రం జాగ్రత్తగా వాహనాలను నడిపితే ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంటుంది. ఇది ఇలా ఉండగా చలి తీవ్రత పెరిగిన కారణంగా చలి మంటలు వేసుకుంటున్నారు. విద్యుత్ వినియోగం కూడా తగ్గింది. రాత్రి వేళల్లో ఫ్యాన్లు వేసుకోవడం లేదు. కూలర్లు, ఏసీలకు గిరాకీ తగ్గింది. చలి తీవ్రతతో వాటిని పక్కకు పడేశారు. పూరి గుడిసెల్లో, రేకుల ఇళ్లల్లో నివసిస్తున్న వారు చలికి తట్టుకోలేకపోతున్నారు. రెండు మూడు దుప్పట్లు కప్పుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. షట్లర్లు, మంకీ క్యాప్ లకు డిమాండ్ పెరిగింది. ప్రతి ఒక్కరూ వాటిని ధరించక తప్పడం లేదు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు చలి తీవ్రతను తట్టుకునేందుకు అత్యంత జాగ్రత్తలు తీసుకుంటున్నారు. గజ గజ వనికిస్తున్న చలికి వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారు. చిన్న పిల్లలతో సమానంగా వృద్ధులను చూసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ జనవరిలో చలి తీవ్రంగానే ఉంటుంది. మరో రెండు రోజులపాటు ప్రజలు జాగ్రత్తలు తీసుకోక తప్పదు. అంతేకాకుండా జలుబు, దగ్గు, జ్వరాల బారిన పడుతున్నారు. ఒక్కసారిగా వాతావరణం లో మార్పు రావడంతో జలుబు జ్వరం వస్తున్నాయి. దీంతో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. రానున్న మూడు రోజులు చలి ప్రభావము ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉంటుందని స్పష్టం చేశారు. ఈశాన్య ప్రాంతాల నుంచి రాష్ట్ర వైపు శీతల గాలులు వేస్తుండడంతో చలి తీవ్రత పెరుగుతుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. అందుకు అనుగుణంగానే మరో మూడు రోజులు చలి తీవ్రంగా ఉంటుందని సూచించింది. ప్రజలు మరింత జాగ్రత్తలు తీసుకోవాలి. హెల్మెట్స్, కళ్ళ అద్దాలు పెట్టుకొని ద్విచక్ర వాహనాలను నడపటం మంచు పడుతున్న సమయంలో ప్రమాదాలకు గురయ్యే పరిస్థితులు నెలకొంటున్నాయి. హెల్మెట్ , అద్దాలపై మంచు చుక్కలు పడడంతో రహదారి కనిపించక ఎదురుగా వచ్చే వాహనాలను ది కొట్టుకునే పరిస్థితి నెలకొంది. ఏది ఏమైనప్పటికీ చలి మంచు తీవ్ర ప్రభావాన్ని చూపుతున్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్త వహించక తప్పదు.

## సమాజంలో ఉపాధ్యాయ వృత్తికి గౌరవ స్థానం

**- ఉత్తమ అవార్డ్ పొందిన హెచ్ఎం జయవాణిదేవి**

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 4 ప్రభాతవార్త

ఉపాధ్యాయ వృత్తి సమాజంలో గౌరవస్థానం ఉందని భావి భారత పౌరులను తీర్చిదిద్దడం ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని ఎంఈవో బి.సైదానాయక్ అన్నారు. శనివారం హుజూర్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సావిత్రిభాయి మండల స్థాయి అవార్డు పురస్కారం సందర్భంగా ఉత్తమ టీచర్‌గా ఎంపికైన పి.జయవాణిదేవి ని, పలువురు మహిళ ఉపాధ్యాయులను అభినందించి ఉపాధ్యాయ సంఘాల నాయకులతో కలిసి సత్కరించారు. ముందుగా సావిత్రిభాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ 41 సంవత్సరాలు టీచర్‌గా సర్వీస్ పూర్తి చేసుకున్న జ యవాణిదేవికి అవార్డ్ రావడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి వీరవెల్లి శ్రీనివాసరెడ్డి,నలబోలు శ్రీనివాసరెడ్డి,జహురే ఆలం,పెనుగొండ శ్రీ నివాస్,అత్తి వెంకటేశ్వర్లు,మాతంగి ప్రభాకర్,తాతరాజు శ్రీనివాస్,తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జ్ఞాన సరస్వతీ దేవాలయంలో వైభవంగా ఫల, పుష్పార్చన

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 4 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని టీచర్స్ కాలనీలోగల జ్ఞాన సరస్వతి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల సందర్భంగా శనివారం అత్యంత వైభవంగా మహిళ భక్తుల నడుమ ఫల, పుష్పార్చన కార్యక్రమం జరిగింది. ఉత్సవాల్లో భాగంగా ముందుగా ప్రాతఃకాలంలో కృష్ణ గోదాదేవి ఉత్సవమూర్తులను పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. అలాగే విష్ణు సహస్రనామ స్తోత్రపారాయణము వీనులవిందుగా పఠించడం జరిగింది. మహిళలు ప్రత్యేకంగా తెచ్చిన పండ్లు, పూలు,గాజులతో ము మ్మార్లు ప్రదక్షణలు, గోదా, రామానుజ అష్టోత్తరాలను సైతం పఠించి అమ్మవారికి పూలు, పండ్లు, గాజులు సమర్పించి పూజలు చేశారు. ఈ కార్య క్రమంలో టిటిడి ఆళ్వారు దివ్యప్రబంధ ప్రాజెక్ట్ సారధ్యంలో శ్రీమాన్ ముడుంబ దామోదరాచార్యులు పాశురాన్ని భక్తులకు వీనులవిందుగా ప్రవచించారు. భక్తులను రక్షిస్తానని మాట ఇచ్చి మాట తప్పని మహా దేవదేవుడు భగవంతుడన్నారు. కార్యక్రమంలో దేవాలయ ఛైర్మన్ పొట్టుముత్తు సోమలక్ష్మి, అర్చకులు పురుషోత్తమశర్మ, శైలజ, శ్రీలత, భవాని, చంద్రకళ, పలువురు మహిళ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి..)

తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖలను భాగస్వామ్యం చేస్తూ అవగాహన కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరేలా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాలు ప్రతి గ్రామంలో నిర్వహించాలని అన్నారు. విద్యార్థులకు రోడ్డు భద్రతపై పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సంక్రాంతి సెలవుల తర్వాత విద్యార్థులచే మండల, జిల్లా కేంద్రాల్లో భారీ ర్యాలీలు నిర్వహించాలని తెలిపారు. ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు తమ పరిధిలో రహదారి భద్రతా కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. రవాణా, పోలీస్, విద్యా, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు సమన్వయంతో రహదారి భద్రతా కార్యక్రమాలు విజయవంతం చేయాలని సూచించారు. ప్రకృతి విపత్తులు, వ్యాధుల కంటే రహదారుల ప్రమాదాల్లో అధికసంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని, ఇది చాలా బాధాకరమని ప్రతి ఒక్కరూ బాధ్యతగా ప్రమాదాల నియంత్రణకు కృషి చేయాలని స్పష్టం చేశారు. రహదారి భద్రతపై పాఠ్యపుస్తకాలలో పొందుపరిచేలా చూస్తామని తెలిపారు. రహదారి భద్రత నియమాలను పాటించని వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని, అవసరమైతే లైసెన్స్ రద్దు చేసి భవిష్యత్తులో లైసెన్స్ జారీ చేసేందుకు అవకాశం లేకుండా సాఫ్ట్వేర్ రూపొందించనున్నట్లు తెలిపారు. రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలలో మంత్రులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేస్తూ విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగపు ప్రయోజనాలు, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తూ కొంతమందికి హెల్మెట్ పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ విస్తృతంగా చేపట్టాలని శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళల ప్రయాణికుల సంఖ్య పెరిగిన మార్గాలలో బస్సు సర్వీసులు పెంచాలని అన్నారు. పాఠశాలలో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని, విద్యార్థులకు నాణ్యమైన, పోషకాలతో కూడిన ఆహారం అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు అందించే ఆహార నాణ్యతను కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఇతర శాఖల అధికారులు తనిఖీ చేయాలని సూచించారు. హాస్టళ్లకు నిత్యావసర వస్తువులు సరఫరా చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు జాప్యానికి తావులేకుండా త్వరగా చెల్లిస్తున్నామని, నాణ్యత విషయంలో రాజీ పడొద్దని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ ఆర్టీఓ, వైద్య, పంచాయతీ రాజ్, జాతీయ రహదారులు, ఆబ్కారీ తదితర శాఖల అధికారులతో మాట్లాడుతూ జనవరి నెల మొత్తం రోడ్డు భద్రతా మాసోత్సవాలను నిర్వహించాలని ఆదేశించారు. అజాగ్రత్త, అధిక స్పీడు, వేగా నియంత్రణ లేకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని నిరంతరం తనిఖీలు చేయాలని తెలిపారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలు, పాటించాల్సిన నియమ నిబంధనలపై.

అవగాహన కల్పించాలని అన్నారు. రోడ్ల పై ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులను అత్యవసర వైద్య సేవలకు ఆసుపత్రులకు తీసుకెళ్లాలనే ఒక ప్రణాళిక ఉండాలని, దీనిని పై అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు. జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన రోడ్ సేఫ్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ గుర్తించి రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కలిగి ఉండేందుకు రంగోలి,వ్యాసరచన,డ్రామా పోటీలు నిర్వహించాలని తెలిపారు.

ఈనెల 8న అన్ని మండలాలలోని హై స్కూల్స్ జూనియర్ కాలేజీలలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఈనెల తొమ్మిదిన తేదీన హెల్మెట్ తప్పక ధరించాలి అని తెలియజేసే విధంగా మోటార్ సైకిల్ ర్యాలీ అలాగే భారీ వాహన డ్రైవర్లతో అవగాహన కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరేలా కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో ఆర్టీఓ సురేష్ రెడ్డి, ఎం వి ఐ జయప్రకాష్ రేడ్డి,ఆదిత్య, జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి బాను నాయక్, డీఈఓ అశోక్, పీఆర్, ఆర్ అండ్ బి ఈఈ సీతారామయ్య, ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 4:**

రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అత్యధిక నిధులు కేటాయించి పాఠశాలలో అన్ని రకాల మౌలిక సౌకర్యాలు కల్పిస్తూ ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారని సాగర్ నియోజక వర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. శనివారం హాలియా లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పి ఆర్ టి యు టి ఎస్ అనుముల, పెద్దవూర , తిరుమలగిరి, నిడమనూరు మండలాల శాఖల ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు విలువలతో కూడిన గుణాత్మకమైన విద్యను అందించడంలో టిఆర్టియు టీఎస్ పాత్ర ప్రశంస నీయమన్నారు. కార్యక్రమంలో హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్ యాదవ్, పెద్దవూర ఎం ఇ ఓ తరి రాము, అనుముల, పెద్దవూర, నిడమనూరు, తిరుమల గిరి సాగర్ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర, జిల్లా



బాధ్యులు మంచికంటి మధు, చెన్ను వెంకటరెడ్డి, దండా వీరారెడ్డి, మహేష్ గౌడ్, పాంపాటి శ్రీనివాస్, మంత్రాల సురేందర్ రెడ్డి, మొక్క వరుణ్ రామ్ గౌడ్, కున్ రెడ్డి సైదిరెడ్డి, కొల్లి శ్రీనివాస రెడ్డి, మందా సైదులు రావు గౌతమ్, పాంపాటి అరవింద్ కుమార్, కుంచం హరివర్ధన్, లోక్ నాథ్,నోవా, జైపాల్ రెడ్డి,మేదరి దేవేందర్, ఇరుమాది పాపిరెడ్డి, చీదళ్ల శ్రీనివాసు, హిమవంత రెడ్డి, నరందాసు దుర్గా ప్రసాద్, జానారెడ్డి, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ ప్రాజెక్టును సందర్శించిన కే ఆర్ ఎం బి, కేంద్ర జలశక్తి బృందం

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త జనవరి 4**





నాగార్జునసాగర్ ప్రాజెక్టును కృష్ణ రివర్ మేనేజ్మెంట్ బోర్డు, కేంద్ర జలశక్తి అధికారుల బృందం శనివారం సంద˘ర్శించింది. గతంలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఇరిగేషన్ అధికారులుప్రాజెక్టు నిర్వహణ, మరమత్తుల కోసం ఒక అంచనా వ్యయాన్ని ప్రభుత్వానికి ఒక నివేదికను పంపించగా అది డ్యామ్ రిహాబిలిటేషన్ అండ్ ఇంప్రూవ్మెంట్ ప్రాజెక్ట్ (డి ఆర్ ఐ పి ) కింద ఆ నిధిని మంజూరు చేయవలసి ఉంటుంది.ఈ నిధిని ఆనకట్ట ల పునరుద్ధరణ, మెరుగు దలకు, సంస్థగతం గా బలపరిచే ప్రాజెక్టు నిర్వహణకు ఉప యోగిస్తారు. ఆ నిధి అవసరమనేది ప్రాజెక్టు నిర్వహణకు ఎంతవరకు సరి పోతుందనే విషయాన్ని పరిశీలించడానికి కేఆర్ఎం బి, కేంద్ర జలశక్తి బృందం ప్రాజెక్టును సందర్శించిందని వారు ప్రాజెక్టులోని ప్రధాన గ్యాలరీని, స్పిల్ వే,ప్రాజెక్ట్ టన్నెల్ అదేవిధంగా ప్రాజెక్టుకు సంబంధించిన ఇత ర పరిస రాలను పరిశీలించడం జరిగిందని నాగార్జున సాగర్ ప్రాజెక్టు అధికారులు తెలిపారు.డ్రిప్ అనేది కేంద్ర జలశక్తి భారత ప్రభుత్వం ద్వారా ప్రపంచ బ్యాంకు రుణ సహాయంతో ప్రపంచ బ్యాంక్ నిధుల సరళితో రాష్ట్రాల ఆనకట్టల కోసం చేపడుతున్న ఒక కార్యక్ర మం. ప్రాజెక్టును పరిశీలించిన కేంద్ర అధికారుల బృందం లో మనోజ్ కుమార్, సంజయ్ కుమార్, అజయ్ యాదవ్, రాజేష్ లు ఉండగా వీరితో పాటు స్థానిక ప్రాజెక్టు అధికారులు పర్యవేక్షక ఇంజనీర్ శ్రీధర్ రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మల్లికార్జునరావు డి. ఇ శ్రీనివాస్, ఏ. ఇ లు ప్రాజెక్టు భద్రతా దళాలు పాల్గొన్నారు.

# వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి: డి ఐ ఈ ఓ దస్రునాయక్

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 4:**

వెనుకబడిన విద్యార్థుల ఉత్తీర్ణతకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అవసరమైతే అదనపు తరగతులు నిర్వహించాలని డిఐఈఓ దస్రునాయక్ అన్నారు. శనివారం హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి తరగతి గదులను, ప్రయోగాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఉత్తీర్ణత శాతం పెంచేందుకు వెనుకబడిన విద్యార్థులను గుర్తించి పరీక్షల దృష్ట్యా ముఖ్యమైన ప్రశ్నలను దానికి సంబంధించిన జవాబు లను విద్యార్థులకు అందజేయాలని సూచించారు. హాలియా కళాశా లలో ఒక లెక్చరర్ నకిలీ సర్టిఫికెట్లతో పని చేస్తున్నాడని అతని సర్టిఫికెట్లు నకిలీవో కావో నిర్ధారించాలని ఈ సందర్భంగా లెక్చరర్లు డిఐఈఓ ను



అడగడం జరిగింది. ఈ ఆరోపణల వల్ల తోటి అధ్యాపకులు అవమానాలకు గురవుతున్నారని, నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుందని , విద్యార్థులకు న్యాయమైన బోధన జరగదని ఈ సందర్భంగా వారు డిఐఈఓకు విన్నవించారు. దీనికి డిఐఈఓ సమాధానాన్ని దాటవేశారు. వారి వెంట ప్రిన్సిపాల్ జాకీర్ హుస్సేన్, అధ్యాపకులు శిల్ప, ఆదిరెడ్డి, సంజీవరెడ్డి తదితరులు ఉన్నారు.

# ముప్పారం ప్రాథమిక పాఠశాలలో చిన్నారుల నృత్యాలు అలరించాయి

**నిడమనూరు ప్రభాతవార్త జనవరి4** నిడమనూరు మండలంలోని ముప్పారం మండల ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులచే కార్య క్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి పాల్గొన్నారు. చిన్నారులు డాన్స్, నాటికలు, కోలాటం, సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. రితిక కార్యక్రమంలో ఏ ఏ పీ సి చైర్మన్ వెంకటమ్మ,నిడమనూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గౌతమ్, ముప్పారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, శ్రీనివాస్, కోటయ్య, గోవర్ధన్, వెంకన్న, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




# బాలాజీ నగరలో ఘనంగా లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలు

**పెద్ద అడిశర్లపల్లి, 04 జనవరి ప్రభాత వార్త:** అందుల అక్షర ప్రదాత లూయిస్ బ్రెయిలీ అని టిఎస్ పి ఆర్ టి యు మండల అధ్యక్షులు, బాలాజీ నగర్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు కె. మున్నా అన్నారు, శనివారం నాడు లూయిస్ బ్రెయిలీ జన్మదిన



వేడుకలను పాఠశాల విద్యార్థు లు ఉపాధ్యాయులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ ఆరు చుక్కలను మారుస్తూ మూడు చుక్కలతో అందుల గల పిల్లలు బాగా చదువుతారని భావించి బ్రెయిలీని ప్రారంభించారని ఆయన అన్నారు, అందులకు చీకటి నుండి వెలుగును నింపిన ఘనుడు లూయిస్ బ్రెయిలీ అని కొనియాడారు,ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# ట్రాక్టర్ బోల్తా పడి యువ రైతు మృతి

**అనంతగిరి జనవరి 04 ప్రభాత వార్త:**





ప్రమాదవశత్తు ట్రాక్టర్ బోల్తా పడి యువ రైతు మృతి చెందిన సంఘటన అనంతగిరి మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామ శివారులో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం అనంతగిరి గ్రామానికి చెందిన బండి వెంకటనారాయణ (40) వ్యవసాయ పనుల నిమిత్తం సాగర్ మేజర్ కాలువ పై ట్రాక్టర్ పై వెళ్తుండగా ట్రాక్టర్ అదుపుతప్పి కాలువలోకి దూసుకెళ్లింది.ట్రాక్టర్ బోల్తా పడటంతో బండి వెంకటనారాయణ అక్కడికక్కడే మృతి చెందాడు.స్థానికులు ట్రాక్టర్లో ఇరుక్కుపోయిన మృతదేహాన్ని జెసిబి సహాయంతో వెలికి తీశారు.పోలీసులు సమాచారం తెలుసుకొని సంఘటన స్థలానికి చేరుకొని మృతదహాన్ని కోదాడ ప్రభుత్వ ఆసుపత్రులకు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.మృతుడికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం పట్టివేత

**కొండ మల్లె పల్లి ప్రభాత వార్త జనవరి 04**

ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి శనివారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో పెద్దవూర నుండి అశోక్ లేలాండ్ ట్రాలీ ఆటోలో 40 బస్తాల పిడిఎస్ బియ్యం సుమారు 20 క్వింటాళ్ళు సభావత్ హనుమంతు, నివాసం పోతేపల్లి గ్రామం. తన యొక్క ఆటోలో పిడిఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తుండగా చెన్నంనేని పల్లి వద్ద పోలీసులు పట్టుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.రేషన్ డీలర్లు, దళారులు ఎవరైనా అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తే చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# రిక్కల వాసుదేవరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన జానా, ఎమ్మెల్యే జైవీర్

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 4:**



అనుముల మండలం మదారి గూడెం గ్రామానికి చెందిన రిక్కల వాసుదేవరెడ్డి మృతి చెందగా శనివారం మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డిలు హాలియాలో నివాసంలో పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకూ తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ఎల్ఓసి అందజేత

**చండూరు,జనవరి4,ప్రభాతవార్త:**

మునుగోడు శాసన సభ్యులు కోమట రెడ్డి రాజగోపాల్రెడ్డి సహకారంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న చండూరు మున్సిపాలిటీకి చెందిన మహ్మద్ యూసుఫ్ కు ఎల్ఓసి 2లక్షల 50వేలు మంజూరు కాగా, శనివారం వారి



కుమారుడు నదీమ్ కు శనివారం ఎమ్మెల్యే అందజేశారు.ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపాలిటీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్గౌడ్,మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్యాదవ్,ట్రస్మా అధ్యక్షులు కోడి శ్రీనివాసులు, పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహాల సర్వే పరిశీలన

*నడిగూడెం, జనవరి 4, ప్రభాతవార్త*

మండలంలోని చాకిరాల గ్రామంలో శనివారం ఇందిరమ్మ గృహాల సర్వేను గృహ నిర్మాణ శాఖ ఈ ఈ జే ఎస్ ఎన్ మూర్తి పరిశీలించారు. సమగ్ర సమాచారాన్ని సేకరించి వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పలు సూచనలు ఇచ్చారు. సర్వేకు వెళ్ళినప్పుడు దరఖాసు దారులు అందుబాటులో లేకపోయినా ఉన్న సమయంలో వెళ్లాలనిఉన్నత చదువుతూనే ఉత్తమ భవిష్యతు సిఐ రామకృష్ణా రెడ్డి మునగాల జనవరి 4 ప్రభాతవార్త ఉన్నత చదువుతూనే విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్తు లభిస్తుందని సీఐ రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ నందు విద్యార్థులకు పరీక్షలపై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం నిర్వహించే పబ్లిక్ పరీక్షల పట్ల భయాందోళన వీడి ఎలాంటి ఒత్తిడికి లోను గురికాకుండ చదువులను కొనసాగించాలని అన్నారు. తద్వార సత్ఫలితాలు సాధిస్తారని తెలిపారు, విద్యార్థినీ విద్యార్థులు గంజాయి డ్రగ్స్ ధూమపానం మద్యపానం లాంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని, తమ కుటుంబ సభ్యులకు కూడా డ్రగ్స్ సైబర్ నేరాల పట్ల తగిన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యా తో పాటు శాస్త్ర సాంకేతిక సమాచారం అవసరం మేరకే స్మార్ట్ ఫోన్ వినియోగించాలని వారు



సూచించారు, అనంతరం పాఠశాలలో ఆరో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ప్రతి క్లాసులో ఫస్ట్ ర్యాంకు సాధించిన వారికి ప్రశంసా పత్రాలను సిఐ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు, ఈ కార్యక్రమంలో కె ఆర్ ఆర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ అర్వపల్లి శంకర్ ,విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయుడు ఒరుగంటి రవి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ బి .సైదయ్య గౌడ్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. పేర్కొన్నారు. సర్వే విషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సయ్యద్ ఇమామ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉన్నత చదువుతూనే ఉత్తమ భవిష్యత్తు

సిఐ రామకృష్ణారెడ్డి

**మునగాల జనవరి 4 ప్రభాతవార్త** ఉన్నత చదువుతూనే విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్తు లభిస్తుందని సీఐ రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ నందు విద్యార్థులకు పరీక్షలపై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం నిర్వహించే పబ్లిక్ పరీక్షల పట్ల భయాందో ళన వీడి ఎలాంటి ఒత్తిడికి లోను గురికాకుండ చదువులను కొనసాగించాలని అన్నారు. తద్వార సత్ఫలితాలు సాధిస్తారని తెలిపారు, విద్యార్థినీ విద్యార్థులు గంజాయి డ్రగ్స్ ధూమపానం మద్యపానం లాంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని, తమ కుటుంబ సభ్యులకు కూడా డ్రగ్స్ సైబర్ నేరాల పట్ల తగిన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యా తో పాటు శాస్త్ర సాంకేతిక సమాచారం అవసరం మేరకే స్మార్ట్ ఫోన్ వినియోగించాలని వారు సూచించారు, అనంతరం పాఠశాలలో ఆరో తరగతి



నుండి ఇంటర్మీడియట్ వరకు ప్రతి క్లాసులో ఫస్ట్ ర్యాంకు సాధించిన వారికి ప్రశంసా పత్రాలను సిఐ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు, ఈ కార్య క్రమంలో కె ఆర్ ఆర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ అర్వపల్లి శంకర్ ,విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయుడు ఒరుగంటి రవి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ బి .సైదయ్య గౌడ్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సనా ఇంజనీరింగ్ కళాశాలకు న్యాక్ బీ ప్లస్ గ్రేడ్



**కోదాడ జనవరి 4, ప్రభాతవార్త:** ఉన్నత ప్రమాణాలతో సాంకేతిక విద్యను అందుకొని ఎందరో విద్యార్థులు ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారని సనా ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ ఎండి నసీరుద్దీన్ అన్నారు. పట్టణంలోని సనా ఇంజనీరింగ్ కళాశాలలో గత రెండు రోజులుగా న్యాక్ బృందాలు తనిఖీలు నిర్వహించారు. కళాశాలలోని విద్యా ప్రమాణాలు, భౌతిక వసతులు, విద్యార్థుల ఉత్తీర్ణత శాతం, అధ్యాపకుల అర్హతలు కళాశాల యాజమాన్యం కల్పించే సదుపాయాలు తదితర అంశాలను పరిశీలించారు. కళాశాల నిర్వహణ తీరుపై సంతృప్తి చెందిన న్యాక్ బృందం కళాశాలకు న్యాక్ బీ ప్లస్ గ్రేడ్ ప్రకటించినట్లు కళాశాల చైర్మన్ ఎండి నజీరుద్దీన్ కళాశాల డైరెక్టర్ నౌమన్ వెల్లడించారు. ఈ సందర్భంగా కళాశాలకు జాతీయస్థాయిలో గుర్తింపు రావడం పట్ల కళాశాల యాజమాన్యం విద్యార్థులు అధ్యాపకులు కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ నజీరుద్దీన్ మాట్లాడుతూ కళాశాలలో ఉన్నత ప్రమాణాలు పాటిస్తూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యనందిస్తున్నామన్నారు. కళాశాల ఆవిర్భావం నుండి నేటి వరకు వేలాదిమంది విద్యార్థులు సాంకేతిక విద్యను పూర్తి చేసి ఉన్నత స్థానాలకు ఎదిగారు అన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో కళాశాలకు అటానమస్ హోదాను సాధించి నగరాల్లో ఫీజు చెల్లించలేని పేద విద్యార్థులకు సనా కళాశాలలో నగరాలకు దీటుగా ఉచితంగా ఉన్నతమైన సాంకేతిక విద్యను అందిస్తామన్నారు. న్యాక్ హోదా రావడానికి కృషిచేసిన అధ్యాపకులకు సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోప్రిన్సిపల్ సిహెచ్ఎస్ నాగప్రసాద్, టీపిఓ నాగేందర్, న్యాక్ కోఆర్డినేటర్లు ఏం సురేష్, ఎండి జానీ పాషా, ఎస్ నాగరాజు, జ్యోతిర్మయి, రఫియా, సుల్తానా, సమియోద్దీన్, ఏజాజ్ హస్మి అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## యాజమాన్య పద్ధతులు పాటించాలి



**నడిగూడెం, జనవరి 4, ప్రభాతవార్త** యాసంగి సీజన్లో రైతులు సమగ్ర ఎరువుల యాజమాన్య పద్ధతులు పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి అన్నారు. శనివారం నడిగూడెంలో సాగుచేసిన వరి పొలాలను పరిశీలించారు. వెదజల్లే పద్ధతిలో సాగుచేసిన వరి పొలాలను పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. వాతావరణము చల్లగా ఉండటంతో ఊరిలో జింకు, పో టాస్ లోపము ఉంటుందన్నారు. జింకు లోపం నివారణకు రైతులు జింక్ సల్ఫేట్ రెండు గ్రాములు నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. యూరియా వాడకం తగ్గించాలన్నారు. అగ్గి తెగులు వరి పైర్లకు ఆశించే ప్రమాదం ఉన్నందున జాగ్రత్తలు పాటించాలన్నారు. నేపద్యంలో యూరియా వాడకము తగ్గించాలన్నారు. మొక్క రోగ నిరోధక శక్తి పెంచుకునేందుకు పొటాష్ ఎకరానికి 25 కేజీలు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ ఎల్లయ్య, ఏఈఓ పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ధనుర్మాస వేడుకలు

**నడిగూడెం జనవరి 4, ప్రభాతవార్త** మండలంలో ధనుర్మాస వేడుకలు కొనసాగుతున్నాయి. ఈనెల 14న గోదాదేవి కళ్యాణం తో వేడుకలు ముగియనున్నాయి. నడిగూడెం శ్రీ కోదండ రామస్వామి, సిరిపురం, రత్నవరం, వేణు గోపాలపురం శ్రీ కోదండ రామస్వామి ఆలయాల్లో వేడుకలు ఘనంగా భక్తి శ్రద్ధలతో ఉన్నారు. మహిళలు వేకువజామున ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజల్లో పాల్గొంటున్నారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు, చక్రధరాచార్యులు ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రోజుకో పాశరం చదువుతూ గోదాదేవికి కానుకలను సమర్పిస్తున్నారు. మహిళలు తమ భక్తిపారవశాన్ని చాటుకుంటున్నారు. తీర్థ ప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.




## దిగని మత్తు పెరుగుతున్న గంజాయి వాడకం

*కోదాడ టౌన్ జనవరి 4 ప్రభాతవార్త*

కోదాడ నియోజకవర్గంలో గంజాయి వినియోగం పలువురిని ఆందోళన కలిగిస్తుంది. కోదాడ పోలీస్ సబడివిజన్ పరిధిలో 2024 సంవత్సరం లో 19 కేసులు నమోదు కాగా సుమారు 15 కేజీల గంజాయి స్వాదిన పర్చుకున్నట్లు డి ఎస్ పి మామిళ్ళ శ్రీధర్ రెడ్డి తెలిపారు. గంజాయి రవాణా కు పాల్పడ్డ 88 మందిని అదుపులోకి తీసుకొని 9 వాహనాలు 1 లారీ ని స్వాదిన ప ర్చుకున్నట్లు తెలిపారు.పట్టుబడిన గంజాయి లొ అధిక భాగం కోదాడ ప్రాతం గుండా ఇతర ప్రాంతాలకు రవాణా అవుతున్న నియోజకవర్గం లొని వివిధ మండలాలలో పట్టుబడుతున్న గంజాయి ఆందోళన కలిగిస్తుంది. తాజాగా మునగాల మండలంలో 2 కేజీల గంజాయి తో పాటు 9మందిని అదుపులోకి తీసుకోవటం గంజాయి మహమ్మారి త్రివతను గుర్తిచవచ్చు. కోదాడ మండలంలోని జాతీయ రహదారి వెంట గల ఒక గ్రామానికి చేందిన 6 గురు యువకులు రెండు నెలలో ఈ తరహా కేసులలొ నమోదు కావటం జరిగింది. ఈ తరహా నేరాలకు పాల్పడున్న వారిలో అధికభాగం యువత ఉండటం జరుగుతుంది. ఒకనాడు కొందరు మాత్రమే ఈ మహమ్మారి బారిన ప డగా నేడు కొన్ని గ్రామీణ ప్రాంతాల వారి తొ పాటు విద్యార్థులు గంజాయి కు పాల్పడుతున్నా నివారణకు తగిన చర్యలు తీసుకోవటం లేదాన్న విమర్శలు వినిపిస్తున్నాయ్. గ్రామీణ ప్రాంతాలలో పటిష్టమైన నిఘా తొ పాటు కోదాడ పట్టణ శివారు ప్రాంతాల్లో పోలీస్ లు గస్తీ పెంచినట్లుఐతే ఫలితం కనిపించవచ్చని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## 10 ఎకరాల లోపు రైతు భరోసా ఇవ్వాలని కోరిన సామాజిక కార్యకర్త

*మునగాల జనవరి 4 ప్రభాతవార్త*

రైతు భరోసాలో 10 ఎకరాల్లోపు రైతులకు రైతు భరోసా అందించాలని సామాజిక ఉద్యమకారులు వేమూరి సత్యనారాయణ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీల్లో ఇచ్చిన రైతు భరోసా కార్యక్రమం ఈ జనవరి 14 నుంచి అమలు చేసే కార్యక్రమం లో భాగంగా 10 ఎకరాల్లోపు ఉన్న వారికే రైతు భరోసాకి నరసింహపురం గ్రామానికి, చెందిన సామాజిక ఉద్యమకారులు వేమూరి సత్యనారాయణ కోరారు. వేదికగా సీఎం రేవంత్ రెడ్డికి ట్విట్టర్లో కోరినట్లు తెలిపారు. బీడు భూములు వందల ఎకరాల ఉన్నవారికి భూస్వాములకు ఐటి చెల్లించే వారికి శ్రీమంతులకు ఈ పథకం అమలు చేస్తే ఖజానాకు భారం పడుతుందని కాబట్టి ఈ పథకాన్ని వారికి నిలిపివేసి. నిరుపేదలకు రైతు కూలీలకు వారి సంక్షేమానికి. ఉపయోగించి వారిని ఆదుకోవాలని అలాగే కౌలు రైతులకు న్యాయం చేసే విధంగా. ప్రత్యేకంగా వారికోసం. నిధులు కేటాయించాలనిత తెలిపారు . వివిధ కారణాలవల్ల రుణమాఫీ కానీ రైతులకు రుణమాఫీ వర్తింపజేయాలని అలాగే వృద్ధులకు వికలాంగులకు పెన్షన్ల పెంపుదల చేసి వారికి అండగా నిలవాలని మహిళలకు ఇస్తానన్న 2500 రూపాయల పథకాన్ని తక్షణమే అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరినట్లు తెలిపారు

## ఘనంగా తాయి స్ బ్రెయిలీ జన్మదిన వేడుకలు

**చిలుకూరు 4 ప్రభాత వార్త** మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రం లో అందుల అక్షర శిల్పి తాయిసు బ్రెయిలీ జన్మదినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎం ఈ ఓ ఎం గురవయ్య మాట్లాడుతూ చూపులేని దివ్యాంగుల జీవితాలలో వెలుగులు నింపిన మహనీయుడు తాయిస్ బ్రెస్లీ అని కొనియాడారు మూడు సంవత్సరాల వయసులోనే తన రెండు కళ్ళను కోల్పోయి చూపు లేనప్పటికీ 20 సంవత్సరాల వయసులో అంధుల కోసం బ్రెయిలీ లిపిని కనుక్కోవడం జరిగింది అని తెలిపారు అందుల కోసం ఆయన నిర్మించిన పాఠశాలలు కళాశాలలు యూనివర్సిటీలను అందులు ఉపయోగించుకుంటూ ఉన్నత విద్యా వంతులుగా ఎదగాలని కోరారు ముందుగా తాయిసు బ్రూస్లీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గిరిబాబు ఉపాధ్యాయులు జగన్ రామారావు తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 5 నుంచి 11వ తేదీ వరకు కాంగ్రెస్ ప్రతినిధుల శిక్షణ తరగతులు

పెద్దవూర, జనవరి 4 ప్రభాతవార్త:



గిరిజన సహకార అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్, రాష్ట్ర ఎస్టీ సెల్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ అధ్యక్షతన నాగారు్జన సాగర్‌లో ఈనెల 5 నుంచి 11వ తేదీ వరకు జరిగే అఖిల భారత గిరిజన ఆదివాసీ కాంగ్రెస్ ప్రతినిధుల శిక్షణా తరగతుల ఉన్నది. ఈ శిక్షణా తరగతులకు ప్రారంభా నికి రేపు రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, ఎంపీ రఘువీర్, ఎమ్మెల్యే జయవీర్, లాలు నాయక్, డీసీసీ అధ్యక్షులు శంకర్ నాయక్, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ లింగారెడ్డి విచే ్చయుచున్నారు. కావున 10గంటలకు పెద్దవూర మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, ఎస్టీ సెల్ నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రమావత్ చిన్న నాయక్ పీఏసీఎస్ డైరెక్టర్ తెలిపారు.

## సోషల్ టాలెంట్ టెస్ట్ లో వల్లాల ఆదర్శ పాఠశాల విద్యార్థులు


శాలిగౌరారం ప్రభాతవార్త జనవరి 4



నల్లగొండ జిల్లాలో, శనివారం నాడు జిల్లా స్థాయిలో జరిగిన సోషల్ టాలెంట్ టెస్ట్ లో,శాలిగౌరారం మండల పరిధిలోని వల్లాల ఆదర్శ పాఠశాలకు చెందిన పి.పవిత్ర జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు మరియు సౌమ్య మూడవ స్థానంలో నిలిచారు మరియు పద్మారావు,పూజ కూడా ఈ టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచారు,వీరిని వల్లాల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణమోహన్ మరియు సోషల్ ఉపాధ్యాయులు శ్రీరాములు, కృష్ణయ్య, సృజన మరియు ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు

## పందిరి జనార్ధన్ రెడ్డి సంతాప సభలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

పెద్ద అడిశర్లపల్లి,(చందంపేట)04జనవరి,ప్రభాతవార్త:



చందంపేట మండల పరిధిలోని మూడుదండ్ల గ్రామానికి చెందిన సిపిఐ నాయకులు పందిరి జనార్ధన్ రెడ్డి సంతాప సభ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పాల్గొని,పందిరి జనార్ధన్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు,ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ ఎమ్మెల్యే వెంకట్ రెడ్డి, ఉజ్జిని యాదగిరి రావు, పి ఎన్ ఆర్ ,పల్లా దేవేందర్ రెడ్డి,పల్లా నర్సింహా రెడ్డి, పందిరి ప్రతాప్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు బద్య నాయక్,కోరెట్ల మాజి సర్పంచ్ దొండేటి మల్లా రెడ్డి,యువజన కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, పందిరి జనార్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోండి

...ప్రమాదాలబారిన పడి యువకులు ప్రాణాలు పోగొట్టుకోవద్దు

...ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

...సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా 300 హెల్మెట్‌లు పంపిణి

...హెల్మెట్ ధరించి రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ



**మునుగోడు,జనవరి4,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రవాణాశాఖ ఆధ్వర్యంలో జనవరి మాసమంతా రోడ్డు భద్రతపై అవగాహన కార్య క్రమాలు చేపడుతున్న సందర్భంగా మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో శనివారం రోడ్డు భద్రతపై అవగాహన బైక్ ర్యాలీ నిర్వహించారు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి. తన మాతృమూర్తి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా పోలీస్‌శాఖ,స్థానిక నాయకులతో కలిసి వాహనదారులకు 300 హెల్మెట్లను ఉచితంగా పంపిణి చేశారు.మునుగోడులోని తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయం నుండి హెల్మెట్ ధరించి మునుగోడు పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా మునుగోడు పట్టణంలో హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తున్న వాహనదారులను ఆపి తానే స్వయంగా హెల్మెట్ తొడిగారు. ప్రమాదాలబారిన పడి యువకులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఎమ్మెల్యే ఆవేధన వ్యక్తం చేశారు.ఉపాధి నిమిత్తం మునుగోడు పట్టణం నుండి వివిద ప్రాంతాలకు వెళ్లే సందర్భంలో చాలా జాగ్రత్తగా ప్రయాణం సాగేలా హెల్మెట్ ధరించాలని ప్రతి ఒక్క వాహనదారున్ని కోరారు.రాబోయే రోజుల్లో రోడ్డు భద్రతపై పెద్ద ఎత్తున్న అవగాహన కార్యక్రమం చేపడతామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి,యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మేకల ప్రమోద్‌రెడ్డి,వేంరెడ్డి జితేందర్‌రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు,పాల్వాయి జితేందర్‌రెడ్డి,చెరుకు వెంకన్న, జాల వెంకన్న, పాలకూరి యాదయ్య,జక్కల శ్రీనను,పోలగోని ప్రకాష్,ఎండి అన్వర్,దుబ్బ ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత మాసోత్సవాన్నీ విజయవంతం చేసేందుకు జిల్లాలో అవసరమైన ప్రణాళికను రూపొందించినట్లు తెలిపిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి







నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జనవరి 4

రోడ్డు భద్రత మాసోత్సవ నిర్వహణపై శనివారం రాష్ట్ర బీసీ, మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర రవాణా శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ లు హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు ,ఎస్పీలు, రవాణా శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లాలో రోడ్డు భద్రత మాసోత్సవం పై ప్రజలకు అవగాహన కల్పించే నిమిత్తం చేపడు తున్న కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ మంత్రికి వివరిస్తూ.... రోడ్డు భద్రత మాసోత్సవానికి సంబంధించి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న జిల్లా విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు గోడపత్రికను ఆవిష్కరించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో జాతీయ రహదారులపై 57 బ్లాక్ స్పాట్స్ ను గుర్తించడం జరిగిందని, ఆ బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. ఇదివరకే బ్లాక్జ స్పాట్స్ రబ్బర్ స్టడ్స్ తో పాటు, స్పీడ్ బ్రేకర్లు వంటివి ఏర్పాటు చేశామని, రోడ్డు భద్రత మహోత్సవం సందర్భంగా మరింత పకడ్బందీగా చర్యలు చేపట్టి రోడ్డు ప్రమాదాలను నివారిస్తామని తెలిపారు. జిల్లాలో వాహనదారులు, ప్రజలు, రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా నెలాఖరులోపు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో పాటు, ఇతర ప్రజాప్రతినిధులు అందరినీ సమన్వయం చేసుకొని జిల్లా, మండల స్థాయిలలో పెద్ద ఎత్తున అవగాహన ర్యాలీలను నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఏకశిలా ఇంటర్నేషనల్ పాఠశాలలో రోడ్డుభద్రతకు సంబంధించి అవేర్నెస్ పార్కును ఏర్పాటు చేయనున్నామని, 300 చదరపు అడుగులలో ఈ పార్కును ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె వెల్లడించారు. నల్గొండ జిల్లాలో 6 జాతీయ రహదారులు ,3 రాష్ట్ర రహదారులు ఉన్నాయని, ప్రమాదాలు నివారించడంలో భాగంగా జాతీయ రహదారుల పై డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించేందుకు శిబిరాలను ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ వివరించారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ మాట్లాడుతూ గత సంవత్సరం తో పోలిస్తే ఈ సంవత్సరం జిల్లా యంత్రాంగం, పోలీస్ శాఖతో కలిసి తీసుకున్న చర్యల వల్ల 17 బ్లాక్ స్పాట్స్ తగ్గాయని, ప్రస్తుతం 49 బ్లాక్ స్పాట్స్ జిల్లాలో ఉన్నాయని తెలిపారు. జాతీయ రహదారులపై డ్రైవర్లకు కంటి పరీక్షలకు ప్రణాళిక రూపొందిస్తు న్నామని ,అదేవిధంగా రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి స్పందిస్తూ డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించే ఆలోచన వినూత్నంగా ఉందని జిల్లా కలెక్టర్ ను అభినందించారు. అంతకుముందు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రోడ్డు భద్రత మహోత్సవం పై మాట్లాడుతూ గతంలో రోడ్డు భద్రత వారోత్సవాలు జరిగేవని, కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని వారోత్సవాలకు బదులుగా మాసోత్సవాలు నిర్వహించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. రోడ్డు భద్రత మహోత్సవం లో అన్ని శాఖలను భాగస్వామ్యం చేయాలని, జిల్లా స్థాయి మొదలుకొని గ్రామస్థాయి వరకు అందరికీ రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని, అన్ని పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని, చిన్నప్పటినుండి పిల్లల్లో అవగాహన కల్పించడం వల్ల ప్రమాదాలు తగ్గుతాయని అన్నారు. మండల కేంద్రాలతో పాటు, జిల్లా కేంద్రాలలో రోడ్డు భద్రతపై ర్యాలీలు నిర్వహించాలని, అన్నిచోట్ల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, అలాగే సినిమా థియేటర్లలో స్లైడ్స్ ద్వారా, పోస్టర్లు, బ్యానర్ల ద్వారా ప్రచారం కల్పించాలని అన్నారు .జాతీయ రహదారులపై బ్లాక్ స్పాట్స్ ను గుర్తించి ప్రమాదాలను నివారించేందుకు చర్యలు చేపట్టాలని, రోడ్లపై ప్రమాదాలు సంభవించ కుండా డ్రైవర్లతోపాటు, 2 వీలర్, 4 వీలర్ అన్ని వాహనదారులకు అవగాహన కార్యక్రమాలను చేపట్టాలన్నారు. రోడ్డు భద్రత,అలాగే రోడ్డు ప్రమాదాలను నివరించడాన్ని సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు తీసుకోవాలని అన్నారు. ఎవరైనా రహదారి భద్రతకు సంబంధించిన నియమాలను ఉల్లంఘిస్తే అవసరమైతే వారి లైసెన్సులను రద్దు చేసేలా నియమాలను తీసు కొస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. అనంతరం మంత్రి సంక్షేమ హాస్టళ్ళు, రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు అమలు చేస్తున్న కార్యక్రమాలపై మాట్లాడుతూ అన్ని సంక్షేమ హాస్టళ్ళు,స్కూల్లలో రాష్ట్ర ప్రభుత్వం కొత్త మెనూ ను అమలు చేస్తున్నదని, జాయింట్ కలెక్టర్ల కు ఈ బాధ్యతను అప్పగించడం జరిగిందని, అందువల్ల అధికారులు తరచూ హాస్టల్ లను తనిఖీ చేసి భోజనం, నాణ్యత, సరుకులు వంటివి తనిఖీ చేయాలని చెప్పారు. మహిళా ప్రయాణికులు ఎక్కువగా ప్రయాణించే ప్రాంతాలలో బస్సుల సంఖ్యను పెంచడంపై రవాణా శాఖ అధికారులు దృష్టి సారించాలని ఆదేశించారు. అలాగే ట్రాఫిక్ పై సైతం అవగాహన కల్పించాలని అన్నారు. రాష్ట్ర రవాణా శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ రహదారి భద్రత మహోత్సవం సందర్భంగా చేపట్టే కార్యక్రమాలపై కలెక్టర్లు,జిల్లా ఎస్పీలకు తెలియజేశారు. అదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్, జిల్లా రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ వాణి, ఆర్టీవో లావణ్య, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# ప్రజా ప్రభుత్వంలో విద్య, వైద్యానికే మొదటి ప్రాధాన్యత

....మెరుగైన వైద్య సేవలు అందించాలి
...ప్రజలకు నమ్మకం కలిగేలా పని చేయాలి
ఎమ్మెల్యే కోమటిరెడ్డి
.వైద్యశాఖ అధికారులతో సమీక్ష సమావేశం



**మునుగోడు,జనవరి4,ప్రభాతవార్త:** మా ప్రజా ప్రభుత్వంలో విద్య,వైద్యానికే మొదటి ప్రాధాన్యత అని, మునుగోడు నియోజకవం వ్యాప్తంగా ప్రభుత్వ ప్రాథమిక ఉప కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ,కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, ఏరియా ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందించాలని మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు.శనివారం మునుగోడు లోని తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి నల్లగొండ,యాదాద్రి భువనగిరి జిల్లాల వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మునుగోడు నియోజక వర్గంలో ఉన్న 52 ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలను పటిష్ట పరిచి ప్రజలకు అందుబాటు లోకి ప్రజా వైద్యాన్ని తీసుకురావాలి అన్నారు. వీటిని పటిష్ట పరిచడానికి అవసరమైన మౌలిక సదు పాయాలను కల్పిస్తానని ,ప్రజల్లో ప్రభుత్వ వైద్యంపై నమ్మకం కలిగేలా డాక్టర్లు, వైద్యాధి కారులు పని చేయాలన్నారు. మునుగోడు నియోజక వర్గాన్ని మునుగోడు మోడల్ వైద్యంగా తీర్చిదిద్దాలని రాష్ట్రమంతా మునుగోడు మోడల్ వైద్యం గురించి చర్చించేలా పని చేయా లన్నారు. దీనికిగాను తన వైపునుండి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 52 ప్రాథమిక ఆరోగ్య కేంద్రా లను పటిష్టపరచడంతోపాటు, నారాయణ పూర్, నాంపల్లి, మును గోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రా లను కమ్యూనిటీ హెల్త్ కేంద్రాలుగా అప్‌డేట్ చేయడం, చండూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఏరియా ఆసుపత్రిగా, మర్రిగూడెం, చౌటుప్పల్‌లో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను పటిష్ట పరిచే విదంగా అన్నిరకాల అను మతులు, నిధులు తీసుకు వస్తా మన్నారు. రాబోయే కాలంలో మునుగోడు మోడల్ వైద్యం గురించి చర్చించు కునేలా ప్రతి ఒక్క వైద్య సిబ్బంది పని చేయాలన్నారు. ప్రతి నెలలో ఒక రోజు వైద్యంపై సమీక్ష నిర్వహిస్తానని, ప్రజా వైద్యంవైపు ప్రజలు మళ్లేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో నల్లగొండ డిఎంహెచ్ఓ పుట్ల మధు, యాదాద్రి డిఎంహెచ్ఓ మనోహర్, నల్లగొండ డిసిహెచ్ఓ డాక్టర్ మాతృ, చండూరు డిప్యూటి డిఎంహెచ్ఓ కళ్యాణ చక్రవర్తి,కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు పాల్గొన్నారు.




## ఉచిత కంటివైద్య శిబిరం

**చండూరు,జనవరి4,ప్రభాతవార్త:**

చండూరు మున్సిపాలిటీలో గల భవాని ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 6 సోమవారం రోజున నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభవారి సహకారంతో సూర్యాపేట లయన్స్‌క్లబ్‌వారి ఆధ్వర్యంలో ఉచిత కంటివైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని చండూరు మండల ఆర్యవైశ్య సంఘంవారు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ఉచిత కంటి వైద్యశిబిరంలో పరీక్షలు నిర్వహించి, అవసరమైనవారి ఉచితంగా ఆపరేషన్ నిర్వహించితిరిగి వారిని చండూరుకు తీసుకురావడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. చండూరు పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# వేసవిలో త్రాగునీటి సమస్య రాకుండా చూడాలి

....మళ్లీ ఫ్లోరైడ్ జాడలు
....మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా
తాగునీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి
...మిషన్ భగీరథ అధికారుల సమీక్షలో
ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



**మునుగోడు,జనవరి4,ప్రభాతవార్త:** రాబోయే వేసవికాలంలో ఎటువంటి తాగునీటి సమస్య లేకుండా చూడాలని ,ఎక్కడా తాగునీటి ఎద్దడి రాకుండా ఇప్పటి నుండే ప్రణాళిక రూపొందించు కోవాలని అధికారులకు సూచించారు.శనివారం మునుగోడు లోని తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఇటీవల కాలంలో మళ్లీ మునుగోడు నియోజకవర్గంలో ఫ్లోరైడ్ జాడలు బయటపడుతున్నాయని, నాణ్యమైన తాగునీరు అందించడానికి ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. రోజురోజుకూ మున్సిపాలిటీలో పట్టణీకరణ పెరిగిపోతుందని,అందుకు అను గుణంగా తాగునీటి సరఫరా అందించాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో మిషన్ భగీరథ పథకం తీసుకొచ్చినప్పటికీ ప్రైవేట్ ఆర్వోఆర్ ప్లాంట్‌నుండి ప్రజలు నీటిని కొనుగోలు చేసుకుంటున్నారని గుర్తు చేశారు.మిషన్ భగీరథ నీటి శుద్ధి కేంద్రాలనుండి గ్రామాలలో ఉన్న ఓవర్‌హెడ్ నీటి ట్యాంకుల వరకు నీటి సరఫరా విషయంలో తలెత్తు తున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించు కోవాలని అన్నారు.గ్రామాలలో నీటి ట్యాంకుల ద్వారా ప్రతి ఇంటికి వెళ్లే అంతర్గత పైపులైన్‌ల పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రాబోయే కాలాన్ని దృష్టిలో పెట్టుకుని సరఫరా చేసే సామర్థ్యాన్ని పెంచాలని సూచించారు. గ్రామాల్లో బోరు నీళ్లు, మిషన్ భగీరథ నీళ్లు కలవకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. పంపుల సామర్థ్యం,నీటి సరఫరా సామర్థ్యం పెంచడానికి కావలసిన నిధులను ,అనుమతులను తీసుకొస్తానని హామీ ఇచ్చారు. రాబోయే కాలంలో ప్రతి ఇంటికీ నాణ్యమైన శుద్ధి చేసిన మిషన్ భగీరథ నీటిని అందించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో నల్లగొండ జిల్లా ఆర్‌డబ్ల్యుఎస్ సిఈ వెంకటేశ్వర్లు, యాదాద్రి జిల్లా ఎస్ఈ కృష్ణయ్య, చౌటుప్పల్ ఈఈ లక్ష్మీ నారాయణ, భువనగిరి ఈఈ కరుణాకర్, నల్లగొండ ఈఈ శాంతికుమారి, డిఈలు,ఏఈలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షుడిగా పెండ్యాల విష్ణు


**చండూరు,జనవరి4,ప్రభాతవార్త:**



మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ సేవాదళ్ అధ్యక్షుడిగా పెండ్యాల విష్ణు నియమితులయ్యారు.శనివారం మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి చేతులమీదుగా ఆయన క్యాంపు కార్యాలయంలో నియామక పత్రాన్ని అందు కున్నారు.ఈ సందర్భంగా విష్ణు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే దిశగా నియోజకవర్గ వ్యాప్తంగా తమ వంతు కృషి చేస్తానని అన్నారు.తన నియామ కానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్,జిల్లా అధ్యక్షుడు సాగర్‌రెడ్డి,మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## సమయపాలన పాటించని ప్రభుత్వ ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

....ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చిన కొమ్ము గణేష్
**చండూరు రూరల్,జనవరి4,ప్రభాతవార్త:**



ప్రభుత్వ ఉపాధ్యాయులు తగిన సమయానికి రాక పిల్లలు చదువుకు దూరం అవుతున్నారని పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలకు తమ పిల్లలను పంపడానికి ఇష్టపడటంలేదని,ఉన్న ఉపాధ్యాయులు సరైన రీతిలో బోధించడంలేదని,ఉపాధ్యాయులు సక్రమంగా పాఠశాలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని సామాజిక ఉద్యమకారుడు కొమ్ము గణేష్ శనివారం ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు.ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు సమయపాలన పాటించకపోవడం,విద్యాబోధన సరిగ్గా లేకపోవడంతో పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపడానికి ఆసక్తి చూపుతున్నారని,కనుక ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు సమయానికి రానివారిపై అనర్హతవేటు వేయాలని కొమ్ము గణేష్ డిమాండ్ చేశారు.శనివారం కొండాపురం గ్రామంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చారు.ఈ విషయంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామి ఇవ్వడం జరిగిందని తెలిపారు.

## సత్తయ్య మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

...కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

**చండూరు రూరల్,జనవరి4,ప్రభాతవార్త:** చండూరు మండలం కొండాపురం మాజీ సర్పంచ్ గాదె పుష్పమ్మ భర్త సత్తయ్య ఇటీవల కాలంలో గుండెపోటుతో మరణించారు.విషయం తెలుసుకున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి శనివారం వారి కుటుంబ సభ్యులను పరా మర్శించారు. సత్తయ్య చిత్రపటానికి పూల మాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్తయ్య చిన్ననాటి నుండి కాంగ్రెస్ పార్టీ క్రియాశీలక కార్యకర్తగా పని చేస్తూ ఏ కార్యకర్తకు కష్టం వచ్చినా తానున్నానంటూ అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి అని గుర్తు చేశారు.ఆయన మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని,కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు అజరామరం అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్,పార్టీ మండల,పట్టణ అధ్యక్షుడు కొరిమి ఓంకారం,అనంత చంద్రశేఖర్‌గౌడ్,కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు మేకల సాగర్‌రెడ్డి,నాయకులు గంట సత్యం, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## దొంతం బుచ్చమ్మ దశదిన కర్మలో పాల్గొన్న

..ఎమ్మెల్యే బాలు నాయక్
**చింతపల్లి,జనవరి4,ప్రభాతవార్త:**



చింతపల్లి మండల పరిధిలోని వింజమూరు గ్రామానికి చెందిన మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి తల్లి బుచ్చమ్మ గత కొన్ని రోజుల క్రితం మరణించగా,శనివారం ఆమె దశదినకర్మ కార్యక్రమానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ హాజరై బుచ్చమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి,నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మాజీ ఎంపిపిలు భవాని పవన్‌కుమార్,మాజీ ఎంపిపి రవినాయక్, మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం,మాజీ జడ్పీటిసిలు హరి నాయక్, మాస భాస్కర్,జంగేటి నరసింహాయాదవ్,మాజీ వైస్ ఎంపిపి శత్రజ్ఞరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్,కోశాధికారి కొండల్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండ్లపల్లి నర్సిరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ దాసరి శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపిటిసి వెంకట్ నర్సింహారెడ్డి,కోఆప్షన్ సభ్యులు జహంగీర్,మాజీ సర్పంచ్ అంగిరేకుల గోవర్ధన్, జితేందర్‌రెడ్డి, జంగయ్య,దాసరి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల స్టడీ మెటీరియల్ వితరణ

**చిట్యాల రూరల్, జనవరి 04, ప్రభాతవార్త :**

చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు 2025 26 విద్యాసంవత్సరంలో ఐదో తరగతిలో చేరేందుకు ఫిబ్రవరి 23న తెలంగాణ ప్రభుత్వం నిర్వహించనున్న వి.టీజీ సెట్ గురుకుల ప్రవేశ పరీక్షకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ తన సొంత నిధులతో కొనుగోలు చేసిన గురుకుల స్టడీ మెటీరియల్ ను శనివారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు గురుకుల విద్య వరమని, ఈ అవకాశాన్ని నాలుగో తరగతి చదివే ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్టడీ మెటీరియల్ ను ఉపయోగించి గురుకులాల్లో సీటు



సాధించా లని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై.జానకి, ఉపాధ్యాయినీలు సరస్వతీ, మోనిక, సరిత, భారతి, విమల తదితరులు పాల్గొన్నారు.




# భూనిర్వాసితులకు తగిన న్యాయం చేస్తాం ..కోమటిరెడ్డి

**నార్కట్పల్లి, జనవరి 4 ప్రభాతవార్త**

ఉమ్మడి నల్లగొండ జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు ప్రారంభించిన బ్రాహ్మణ వెల్లెంల ఉదయసముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ పనుల కారణంగా భూనిర్వాసితులకు పూర్తి న్యాయం చేస్తామని రాష్ట్ర రోడ్డు మరియు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం ఉదయసముద్రం లెఫ్ట్ కెనాల్ నిర్మాణంలో భూమిని కోల్పోయిన నేరెడ గ్రామానికి చెందిన ఒర్సు సత్యనారాయణ కుటుంబ సభ్యులతో తన నివాసంలో కలుసుకుని మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో ఉదయ సముద్రం కాల్వ నిర్మాణ పనులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు, భూనిర్వాసితులకు సరైనపరిహారం చెల్లించకుండా పనులు పూర్తికాకుండా చేశారు కానీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వారితో మాట్లాడి ప్రస్తుత మార్కెట్



ధరలకు అనుగుణంగా వారికి నష్ట పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చి నిలిచి పోయిన పనులను పూర్తి చేసేందుకు వారిని ఒప్పించారని నార్కట్‌పల్లి మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య తెలిపారు. ఆయన మాటలకు ఒప్పుకున్న సత్యనారాయణ కుటుంబ సభ్యులు తమ అభ్యంతరాలను ఉపసంహరించు కుంటున్నామని, పనులు చేసుకోవడానికి అంగీకరించినట్లు తెలిపారు.

# రాష్ట్రస్థాయి మహిళా ప్రతిభ పురస్కారం

**2025 అవార్డు అందుకున్న నడికుడి యాదప్రియ**




**నకిరేకల్ ప్రభాతవార్త 4జనవరి** శుక్రవారం రవీంద్ర భారతి హైదరాబాదులో జరిగిన శ్రీమతి సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకల్లో భాగంగా నడికుడి యాదప్రియ, ల్సీఱ్రి కడపర్తి పాఠశాల ఉపాధ్యాయురాలు రాష్ట్రస్థాయి మహిళా ప్రతిభా పురస్కార అవార్డు 2025 తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క మరియు మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంత రావు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ శ్రీమతి సావిత్రిబాయి పూలే ఉత్సవ కమిటీ 2025 చైర్ పర్సన్ మణి మంజరి చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. 194వ జయంతి వేడుకల్లో భాగంగా నడికుడి యాదప్రియ, ల్సీఱ్రి కడపర్తి పాఠశాల ఉపాధ్యాయురాలు రాష్ట్రస్థాయి మహిళా ప్రతిభా పురస్కార అవార్డు 2025 తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క మరియు మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంత రావు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ శ్రీమతి సావిత్రిబాయి పూలే ఉత్సవ కమిటీ 2025 చైర్ పర్సన్ మణి మంజరి చేతుల మీదుగా అందుకోవడం జరిగింది.

# బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతున్న లక్ష్మీనృసింహ్మని ఆలయం

**నార్కట్పల్లి, జనవరి 4 ప్రభాతవార్త**


జిల్లాలోని ప్రసిద్ధ వైష్ణవ క్షేత్రాలలో ఒకటైన మండలంలోని శాపల్లి శ్రీశ్రీ కమలాద్రి లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆలయం ముస్తాబవుతోంది. ఈ నెల 8 నుండి ప్రారంభం కానున్న బ్రహ్మోత్సవాలు 10 రోజుల పాటు కొనసాగుతాయని ఆలయ అనువంశిక అర్చకులు కారంపూడి నర్సింహాచార్యులు, రాకేశాచార్యులు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 8 న తొళక్కం, 9న ప్రబంధ పారాయణాలు, 10న హనుమంత సేవ, పరమ పదోత్సవం, 11న రాత్రికి అంకురార్పణ, 12న ధ్వజారోహణ (గరుడముద్ద), 13న కళ్యాణోత్సవ, 14న అశ్వవాహన సేవ, 15న బలిహరణ, నిత్య హోమాలు, 16న దివ్య విమాన రథోత్సవం, రాత్రికి



దోపోత్సవం, 17న పుష్పయాగం, ఏకాంత సేవ, 18న స్వామి వారిని గ్రామంలోని ఆలయంలోకి చేర్చుట, శృంగార దోలోత్సవంతో ఉత్సవ పరిసమాప్తి జరుగనుంది. ఉత్సవాల్లో భాగంగా స్వామి వారి కళ్యాణోత్సవానికి దోపోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని రంగులతో ముస్తాబు చేసి విద్యుత్ దీపాలతో అలంకరిస్తున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు అర్చకులు తెలిపారు. బ్రహ్మోత్సవాల నిర్వహణకు భక్తులు ఆర్థికంగా హార్దికంగా సహాయ సహకారాలను అందించాలని భక్త బృందం కోరారు.

# కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**నార్కట్పల్లి, జనవరి 4 ప్రభాతవార్త**



బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు నకిరేకల్ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య, మండల నాయకులు దుబ్బాక శ్రీధర్ యాదవ్‌లు సూర్యాపేట శాసన సభ్యులు మాజి మంత్రి జగదీశ్వర్ రెడ్డితో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలపరచిన నాయకుల విజయానికి కృషి చేయాలని, ప్రభుత్వం చేస్తున్న మోసాలను ఎండగడుతూ ప్రజలకు నిజమైన న్యాయం బిఆర్ఎస్‌తోనే సాధ్యమని అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా కేసీఆర్ సూచించినట్లు వారు తెలిపారు.

# చౌడంపల్లి చెరువును నింపాలి

**కలెక్టర్‌కు వినతి పత్రం అందించిన గ్రామస్థులు**

**నార్కట్పల్లి, జనవరి 4 ప్రభాతవార్త**



మండలంలోని చౌడంపల్లి గ్రామంలో ఉన్న ఉదయ సముద్రం ప్రాజెక్టు రిజర్వాయర్ నుండి భూగర్భ జలాలు చౌడంపల్లి వైపు రాకుండా భూమిలో పల సహజ సిద్ధమైన డైక్ (పెద్ద బండ ) అడ్డుగా ఉండడం వల్ల గతంలో ప్రాజెక్టు నిండుగా ఉంటే బోర్లు బాగా పోస్తాయనే ఆశాభావంతో నాట్లు ఎక్కువగా వేసిన రైతులు బోర్లు పోయక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని చౌడపల్లి, కొండపాకగూడెం, చెరువులను వెంటనే నింపి రైతులను ఆదుకోవాలని చౌడపల్లి మాజి ఉపసర్పంచ్ దామెర ఉదయ్ కుమార్ నేతృత్వంలో ఆయా గ్రామాలకు చెందిన రైతులు శనివారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ప్రాజెక్టు ఈఈ శ్రీనివాస్ రెడ్డిలకు వినతి పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో డిఈ విఠల్, శ్రీనివాస్, రైతులు భగవంత్ రెడ్డి, నర్సిరెడ్డి, వెంకట్ రెడ్డి, చంద్రయ్య, రామలింగయ్య, గంధం లింగయ్య , బొప్పాని గోపాల్, వేణు, ఎల్లమ్మ, లక్ష్మి, నర్రా శేఖర్ రెడ్డి, శ్రీను, సమ్మిడి లింగారెడ్డి, చింత లింగయ్య, మల్లయ్య, నగేష్, శివ పాల్గొన్నారు.

# కార్మిక వర్గానికి కాంగ్రెస్ ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలి

**-సీఐటీయు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మినారాయణ**

**పెద్దవూర, జనవరి 4 ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందర అన్ని రంగాల కార్మికులకు కనీస వేతనాలు అమలు చేస్తామని అర్హత కలిగిన వారిని పర్మినెంట్ చేస్తానన్నా హామీని వెంటనే అమలు చేయాలని సీఐటీయు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మినారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పెద్దవూర సీఐటీయు మండల సమన్వయ సమావేశం మండల కేంద్రంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రంలో ఉన్న కోటి20లక్ష మంది సంఘటిత అసంఘటిత, స్కీముల్లో పనిచేస్తున్న కార్మికులందరికి కనీస వేతనాలు అమలు చేస్తామని, వివిధ శాఖల్లో పార్ట్‌టైం ఫుల్ టైం ఎన్ఎంఆర్ డైలీ వేజ్ కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాల్లో అర్హత ఉన్న వాళ్లను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారని అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన ఏ ఒక్క రంగం కార్మికులకు ఇవాళ వేతనాలు పెరగలేదని విమర్శించారు. హామీలు అమలు చేయకపోతే భవిష్యత్తులో రాష్ట్రంలో కార్మికవర్గం ఎంతటి పోరాటాలకైనా సిద్ధమవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు మండల కన్వీనర్ ఎస్‌కె.బషీర్, బాబిరెడ్డి, రఘువర్ధన్, మహేష్, రోశయ్య, శ్రీను, వెంకన్న, ప్రభాకర్, దుర్గయ్య, సత్యనారాయణ, ఆర్‌బి.నాయక్ తదితరులు ఉన్నారు.




# మాజి మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**నార్కట్పల్లి, జనవరి 4 ప్రభాతవార్త**



మాజి మంత్రి సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీష్ రావును కలిసి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు మాజి జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, నకిరేకల్ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య .నూతన సంవత్సరం అందరి జీవితాల్లో వెలుగులు తేవాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీసి వారి ఆలోచన విధానాన్ని పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలి

### రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జనవరి 4**

శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎస ఎల్బీసీ వద్ద ఉన్న డాన్ బోస్కో ఉన్నత పాఠశాలలో రెండు రోజులపాటు నిర్వహించిన జిల్లా స్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శన, సైన్స్, గణిత మరియు పర్యావరణ ప్రదర్శన ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై రాష్ట్ర స్థాయికి ఎంపికైన ప్రదర్శనలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో సైన్స్ కు పోటీ పెరుగుతున్నదని అన్నారు. సైన్స్ ఆధారంగానే జీవన విధానం మారుతున్నదని, ఆధునిక వ్యవసాయ రంగంలో సైన్స్ ది కీలకపాత్ర అని, అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వల్ల ప్రపంచవ్యాప్తంగా పోటీ పెరుగు తున్నదని తెలిపారు. వ్యవసాయ రంగంలో మానవ వనరులను తగ్గిస్తూ గిట్టుబాటు ధరలు ఏ విధంగా సాధించాలో రైతులు అవలంబిస్తు న్నారని, గతంలో వ్యవసాయం చేయడం కష్టంగా ఉండేదని, శాస్త్రవేత్తలు వివిధ రకాల యంత్ర పరికరాలు, పనిముట్లు కనుక్కో వడం వల్ల ప్రస్తుతం వ్యవసాయం చాలా సులభమైందని తెలిపారు. బీటెక్ లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఒక సబ్జెక్టుగా ఏర్పాటు చేయడం జరిగిందని చైర్మన్ తెలిపారు. సైన్స్, గణితం, పర్యావరణం, కమ్యూనికేషన్ తదితర ముఖ్యమైన 7 అంశాలు మనిషి చుట్టూ ముడిపడి ఉన్నాయని, జిల్లా స్థాయిలో నిర్వహించిన విద్యా వైజ్ఞానిక



ప్రదర్శనలో 236 ప్రాజెక్టుల ను 2000 మంది విద్యార్థులు సందర్శించడం అభినంద నీయమని తెలిపారు .భవిష్యత్తు శాస్త్రవేత్తలను తయారు చేయడంలో ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని, విద్యార్థుల సృజనాత్మకతను, నైపుణ్యా లను వెలికి తీసి వారిని శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలని, విద్యార్థుల ఆలోచన విధానాన్ని పెంపొందించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధనత ఇస్తున్నదని, ఇందులో భాగంగా బడ్జెట్లో ప్రతి సంవత్సరం 21 వేల కోట్ల రూపాయలను విద్య పై ఖర్చు చేస్తున్నదని, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల వ్యవస్థను అమలు చేస్తున్నదని, రాష్ట్ర వ్యాప్తంగా 28 నియోజక వర్గాలలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళు ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు .శాస్త్ర సాంకేతికత పెరుగుతున్న కొద్దీ లాభాలు, నష్టాలు రెండు ఉన్నాయని ముఖ్యంగా తెలంగాణలో రాష్ట్ర రాజధాని హైదరా బాద్ చుట్టూ జిల్లాలు ఉండడం, అన్ని వసతులు ఉండడం, ట్రాన్స్పోర్ట్ తో పాటు, రవాణా ,రోడ్డు మార్గాలు పెంపొందడం ఉన్నప్పటికీ నల్గొండ జిల్లాలో తక్కువ అక్షరాస్యత ఉందని అన్నారు.



అక్షరాస్యత తక్కువ ఉన్న మండలాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడమే కాకుండా ప్రత్యేక నిర్ణయాలతో ఆ మండలాలలో వసతులను కల్పించి అక్షరాస్యతను పెంపొందించేందుకు చర్యలు చేపట్టాల్సి న అవసరం ఉందని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా 18 లక్షల ఇరవై వేల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదువు తున్నారని, 26 వేల పాఠశాలలు ఉన్నాయని, 6000 పాఠశాలలు మూతపడే పరిస్థితిలో ఉన్నాయని, గురుకులాలలో ఆరు లక్షల మంది విద్యార్థులు ఉన్నారని, డ్రాప్ అవుట్లను తగ్గించి విద్యార్థుల సంఖ్యను పెంపొందించడంపై విద్యాశాఖ అధికారులు దృష్టి సారించాలని అన్నారు. జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, ప్రదీప్ ఫౌండేషన్ సీఈఓ గోనా రెడ్డి ,జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతిలు మాట్లాడారు . మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి , మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, డాన్ బోస్కో స్కూల్ ప్రిన్సిపల్ బాలశౌరి రెడ్డి, గుమ్మలమోహన్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# 26వ రోజు కు చేరిన సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరవధిక సమ్మె

### సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జనవరి 4** ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి కి మరియు వివిధ మంత్రులకు ట్విట్టర్ వేదికగా సోషల్ మీడియాలో పోస్ట్ లు చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మోలుగూరి కృష్ణ బొమ్మగాని రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పిసిసి అధ్యక్ష హోదాలో సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు రెగ్యులర్ చేయాలని లేని పక్షంలో తక్షణమే పే స్కేల్ అమలు చేయాలని కోరారు. నిన్నటి రోజున మీడియా ముఖంగా సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయడం కుదరదు అని గౌరవ ముఖ్యమంత్రి మాట్లాడటం బాధాకరమని మాట ఇచ్చి ఇలా మాట్లాడటం తీవ్రంగా ఖండిస్తున్నామని, రెగ్యులర్ చేయటం సాధ్యం కానప్పుడు తక్షణమే పే స్కేల్ ఇవ్వాలని విద్యార్థుల యొక్క శ్రేయస్సు ను దృష్టిలో ఉంచుకొని డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. దీక్షకు మద్దతుగా హై కోర్టు అడ్వకేట్ రాపోలు భాస్కర్ , ఎంసీపీఐ జిల్లా కార్యదర్శి వస్కుల మట్టయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శోభన్ బాబు హాజరైనారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు కంచర్ల మహేందర్, క్రాంతి కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ చంద్రశేఖర్, ఎమ్ నీలాంబరి, మహిళా అధ్యక్షురాలు గుమ్మల మంజులారెడ్డి, మహిళా కార్యదర్శి సావిత్రి, అసోసియేట్ ప్రెసిడెంట్ వి. సావిత్రి , కోశాధికారి పుష్పల



త, సాయిలు , ఉపాధ్యక్షులు వెంకట్, జి వెంకటేశ్వర్లు, ఇటికాల రమేష్, ఎర్రమల్ల నాగయ్య, ప్రచార కార్యదర్శి చందపాక నాగరాజు,బంటు రవి, లలిత, కొండయ్య, యాదయ్య, యాట వెంకట్, జి వెంకటేశ్వర్లు,ధార వెంకన్న, శ్రీనివాస్, వి రమేష్, వసంత, సుజాత, నిరంజన్, వెంకటకృష్ణ, నాగయ్య, భిక్షం, బిక్షమా చారి, మొయిజ్ ఖాన్, పరమేశ్,నాగభూషణం చారి, రహీం, పాండు నాయక్, జానయ్యా, చంద్రమోళి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

### ఇందిరమ్మ ఇల్లు మోడల్ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ, జనవరి 04, ప్రభాతవార్త:** నియోజకవర్గంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. శనివారం పట్టణంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఇందిరమ్మ ఇల్లు మోడల్ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేదలకు ఉచితంగా ఇల్లు నిర్మిస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద మొదటి విడతగా నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో ప్రతి మండల కేంద్రంలో మోడల్ హౌస్ గా నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఇంటిలో నివసించే ప్రజలే నిర్మాణం చేసుకునేలా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, 400 చదరపు అడుగులు తగ్గకుండా స్థలంలో ఒక బాత్రూమ్, ఒక కిచెన్ ఉండేలా నిర్మాణం చేసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. సొంత స్థలం ఉన్నవారికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయంతో నాలుగు విడతలలో సహాయం పేదలకు అందుతుందని అన్నారు. ప్రభుత్వం ఇంటిని మహిళల పేరు మీద మంజూరు చేస్తున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అల్లంపల్లి నరసింహ, దేవేందర్ నాయక్, పున్న వెంకటేశ్వర్లు, మారుపాకుల సురేష్ గౌడ్, కోర్ర రామ్ సింగ్, కిన్నెర హరికృష్ణ, డిఈ రామ నర్సింహారెడ్డి, ఎంపీడీవో డానియల్ తదితరుల ఉన్నారు.



## నల్లగొండ వార్త

# రోడ్లు పూర్తి చేయాలి ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్



**దేవరకొండ, జనవరి 04, ప్రభాత వార్త:**

పది ఏళ్లుగా దేవరకొండ మున్సిపల్ పరిధిలో పెండింగ్ లో ఉన్న రోడ్లను పూర్తి చేయాలని వాటికి కావలసిన నిధులు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పేర్కొన్నారు. శనివారం దేవరకొండ మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ అల్లంపల్లి నరసింహ అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ. వార్డుల్లో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని సూచించారు. త్వరలో పట్టణంలో 100 పడకల ఆసుపత్రిని 200 పడకల ఆసుపత్రిగా మార్చబోతున్నట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమావేశానికి మున్సిపల్ వైస్ చైర్మన్ రహత్ అలీ, కౌన్సిలర్లు, అధికారులు హాజరయ్యారు.

# కేటీఆర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రవీంద్ర కుమార్

**దేవరకొండ, జనవరి 04, ప్రభాత వార్త:**



నూతన సంవత్సరం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల శాసన సభ్యులు కేటీఆర్ కు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ శనివారం హైదరా బాదు లో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డితో కలిసి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో ప్యూర్ ఫైడ్ ను బహుకరించడం అభినందనీయం

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 4:**

అనుముల మండలం రామడుగు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ధరావత్ దేవా ఉదయం వాటర్ ప్యూర్ ఫైడ్ ను బహుకరించడం అభినందనీయమని అనుముల మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి అన్నారు. శనివారం పాఠశాలలో ప్యూరిఫైడ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దొండేటి సైదిరెడ్డి నారాయణమ్మ కుమార్తె బ్రహ్మ త జ్ఞాపకార్థ వాటర్ ప్యూరిఫైడ్ ను అందజేయడంతో పాటు విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్ అందజేయడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కట్ట మధుసూదన్, ఉపాధ్యాయులు ప్రసాద్, జీవిత, గుర్రం ప్రభాకర్ రెడ్డి, చెన్ను వెంకటరెడ్డి, మంచిగంటి మధు సూదన్, సయ్యద్ మియా, చింతపల్లి రవీందర్, రాజశేఖర్, శ్రీరాములు, పంచాయతీ సెక్రెటరీ గిరి, లక్ష్మయ్య, లింగమ్మ, రాణి, సాయమ్మ, సైదమ్మ, రాంబాబు ,మల్లయ్య, కోటయ్య , బ్రహ్మానందరెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# కోర్టు భవనం మొదట ప్రతిపాదించిన స్థలంలోనే నిర్మించాలని తహసిల్దార్ కు వినతి

*రామన్నపేట, జనవరి 4 ప్రభాతవా ర్త*

ామన్నపేటకు మంజూరైన సీనియర్ సివిల్ అదనపు కోర్టును మొదట ప్రతిపాదించిన కొమ్మాయిగూడం దారిలోనే నిర్మించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య డిమాండ్ చేశారు. కొమ్మాయిగూడెం, రామన్నపేట ప్రాంత ప్రజలతో కలసి స్థానిక తహసిల్దార్ లాల్ బహదూర్ కు వినతిపత్రం అందించి అనంతరం మాట్లాడుతూ మొదట రెవెన్యూ శాఖ కొమ్మయిగూడెం రహదారిలో ఐదు ఎకరాల భూమి కేటాయించి కోర్టుకు ప్రతిపాదించారు. కోర్టుకు అనువైన స్థలం కావడంతో పరిసర భూముల్లో యజమానులు కూడా బాట ఇవ్వడానికి ముందుకు వచ్చారు కానీ ప్రస్తుతం అంబుజా ఆదాని సిమెంట్ పరిశ్రమ పడుతుందని సాకుతో శివనేనిగూడెం ప్రాంతానికి మార్చడం ఈ ప్రాంతానికి తీవ్రమైన అన్యాయం చేయడం జరుగుతుందని అన్నారు. అంబుజా సిమెంట్ పరిశ్రమ నెలకొల్పితే ప్రజలు ప్రతిఘటిస్తారని కోర్టును కూడా ఇదే ప్రాంతంలో నెలకొల్పాలని అన్నారు. శివనేనిగూడెం ప్రాంతంలో పెడితే సుదూర మండలాలకు నుంచి వచ్చే ప్రజలకు రామన్నపేట పట్టణ అభివృద్ధికి ఆటంకంగా మారుతుందని అక్కడ క్రషర్ మిల్లులు, ఐడియాల్ కంపెనీ కాలుష్యం, శబ్దాల మూలంగా కోర్టుకు తీవ్రంగా నష్టం జరుగుతుందని అన్నారు.మొదట ప్రతిపాదించిన స్థలంలోనే కోర్టును కేటాయించాలని లేనిపక్షంలో రామన్నపేట మండల ప్రజలతో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ నాయకులు ఎండి రెహాన్,సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి నగేష్, నాయకులు గొరిగే సోములు, బావండ్లపల్లి బాలరాజు,సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి శానగొండ వెంకటేశ్వర్లు ఎర్ర రవీందర్ పొట్ల చెరువు నాగయ్య,గౌడ సంఘం అధ్యక్షులు ఎర్ర వెంకటేశం టిఆర్ఎస్ నాయకులు బాలగొని నరసింహ,గుండు లింగయ్య,వీరమల్ల ముత్తయ్య,ఎర్ర సత్తయ్య, గోపగోని శంకరయ్య,గోపగోని భాస్కర్, శానగొండ రాము,గుణగంటి మల్లేశం,జల్లెల మల్లేశం, మచ్చ నరేష్ పాల్గొన్నారు.



# ఆరోగ్య సమాజ నిర్మాణమే లక్ష్యం: కొండవీటి మధుసూదన్ రెడ్డి

*బీబీనగర్ జనవరి 4, ప్రభాతవార్త:*

ఆరోగ్య సమాజ నిర్మాణం లక్ష్యంగా ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన పెంచేందుకు ఇంటింటా ఆరోగ్యం దేశానికి సౌభాగ్యం అన్న నినాదంతో కిడ్స్ కింగ్ డమ్ గ్లామర్ హై స్కూల్ ఆధ్వర్యంలో గ్రామాల్లో ఆరోగ్య మేళాలు నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ కొండవీటి మధుసూదన్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ నేడు మండల కేంద్రంలోని పి ఆర్ జి ఫంక్షన్ హాల్ లో గ్రేట్ అల్యూమిని సమావేశంలో భాగంగా ఆరోగ్యంపై అవగాహన కల్పించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, నేచర్ కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ రామచంద్ర రావు తో పాటు ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొననున్నట్లు తెలిపారు. ఆరోగ్యం పట్ల సమాజంలో మార్పు తీసుకురావడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. విద్యార్థుల్లో ఆరోగ్యంపై చిన్నప్పటినుండే మార్పు తీసుకొచ్చేందుకు బీజం వేయడంతోనే సాధ్యపడుతుందని తెలిపారు. ఆరోగ్య ఉద్యమాలు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల్లో కూడా కొనసాగిస్తామని తెలిపారు. ఆరోగ్య సమస్యలు ఉత్పన్నం కాకుండా ఇప్పటినుండే వాడి పట్ల జాగ్రత్తలు తీసుకునే విధంగా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. వ్యవసాయం దండగ అనడం కాకుండా వ్యవసాయం పండుగ అన్న విధంగా సేంద్రియ వ్యవసాయం చేసే విధంగా అవగాహన కల్పించడమే లక్ష్యం అని తెలిపారు. విద్యా, వైద్యం ప్రభుత్వం పరంగా నిర్వహిస్తేనే పరిస్థితి మెరుగుపడుతుందని తెలిపారు. గ్రేట్ అల్యూమిని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.



# మాదిగలంతా తరలిరావాలి

*అడ్డగూడూరు, జనవరి 4 ప్రభాతవార్త:*

ఎస్సీ వర్గీకరణ అమల్లోకి తెచ్చేందుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరగబోయే లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమానికి మాదిగలంతా తరలి రావాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సూరారం రాజు మాదిగ పిలుపునిచ్చారు. శనివారం ఆయన అధ్యక్షతన పట్టణ కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశానికి లక్ష డప్పులు వెయ్యి గొంతుల నియోజకవర్గ నాయకులు ఎర్ర అందీప్, చిప్పలపల్లి మహేష్, వంగూరి నరేష్ ముఖ్య అతిథులుగా హాజరై లక్ష డప్పులు వెయ్యి గొంతుల మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బాలెంల మల్లేష్, ఉపాధ్యక్షుడిగా మేకల తరుణ్, ప్రధాన కార్యదర్శిగా మందుల నవీన్ కుమార్, కార్యదర్శిగా బోడ యాదగిరి ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పనుమటి సతీష్, బాలెంల నరేష్, మందుల జానీ, జిల్లా రాకేష్, దర్శనాల సతీష్, బోనాల నరేందర్ పాల్గొన్నారు



# సేవాలాల్ మహారాజ్ జయంతిని జాతీయ సెలవు దినంగా ప్రకటించాలి

### జాతీయ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ కు వినతి

*భువనగిరి రూరల్ డిసెంబర్ 4 ప్రభాతవార్త:*

శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని జాతీయ సెలవుదినంగా ప్రకటించి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు భూక్య సంతోష్ నాయక్ కోరారు. భువనగిరి జిల్లా పర్యటనలో జాతీయ షెడ్యూల్ ట్రైబల్ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా పర్యటనలో భాగంగా ఆయనను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,.. సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని జాతీయ సెలవు దినంగా ప్రకటించాలనీ, అలాగే గోర్ బోలి భాషను ఎనిమిదో వ షెడ్యూల్లో చేర్చాలని, భారతదేశంలో లంబాడీల జనాభా 16 కోట్లు తెలంగాణలో 47 లక్షల బంజారా లు ఉన్నారని, లంబాడ జాతికి ఉన్న ఏకైక గుర్తింపు సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్, బంజారా జాతిని ఏకం చేసి సన్మార్గంలో నడవాలని జాతీ అభివృద్ధికి అహర్నిశలు పాటుపడిన మహా గొప్ప వ్యక్తి సేవాలాల్ మహారాజ్ అని అందుకే ఆ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి,సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలనీ, భారతదేశంలో గిరిజనులు మాట్లాడే ఏకైక భాష గోర్ బోలి కాబట్టి గోర్బోలి భాషను ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు నరేష్ నాయక్, జిల్లా అధ్యక్షులు కిషన్ నాయక్, చంద్రబాన్ నాయక్,పాల్గొన్నారు.






# రోటరీ క్లబ్ చేస్తున్న సామాజిక సేవలు అభినందనీయం

### హైకోర్టు న్యాయవాది ఎం. ఎ రహీం

*గుండాల, జనవరి 4 ప్రభాత :*

యాదాద్రి భువనగిరి జిల్లాలోని రోటర్ క్లబ్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండడం అభినందనీయమని హైకోర్టు న్యాయవాది,జిల్లా ఏజిపి ఎం. ఏ రహీం అన్నారు. శనివారం మండలంలోని వెల్మజాల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు రోటరీ



క్లబ్ భువనగిరిఆధ్వర్యంలో ప్రింటర్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలు అందించడానికి రోటరీ క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని కొనియాడారు.బస్సు సౌకర్యం లేని గ్రామాల నుంచి విద్యను అభ్యసించడానికి ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పేద విద్యార్థులకు రవాణా సౌకర్యాల నిమిత్తం సైకిళ్లను పంపిణీ చేస్తుండడం హర్షనీయమని కొని యాడారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు, కార్యదర్శులు కె.నర్సింగ్ రావు, కార్య దర్శి కూచిపూడి సత్యనారాయణ, కోశాధికారి దేవేంద్రాచారి,మాజీ అధ్య క్షులు శట్టి బాలయ్య, రిటైర్డ్ ఎమ్మార్వో కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, డైరెక్టర్ భోగ హరికృష్ణ, నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయుడు గౌసోద్దీన్, మాజీ సర్పంచ్ సంగి బాలకృష్ణ,ఉపాధ్యాయులు పి.యాదయ్య, బ్రహ్మాచారి, జోసఫ్, నరేందర్, రవి, సుధారాణి, నర్సిరెడ్డి, సంతోష, మధు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చల కట్టసోమేశ్వరాలయం క్యాలెండర్ ఆవిష్కరణ

*భువనగిరి రూరల్ జనవరి 4 ప్రభాతవార్త :*

భువనగిరి పట్టణంలోని అతి పురాతన ప్రముఖ పుణ్య క్షేత్రమైన శ్రీ పచ్చల కట్ట సోమేశ్వరాలయం దేవస్థానం యొక్క నూతన సంవత్సర కాలమానిని శనివారం ఆలయం వద్ద ఆలయం చైర్మన్ కొల్లూరి రాజు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ ఊర్ రెహమాన్ అవేస్ చిస్తీ,పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్,పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్,ఆలయ ప్రధాన అర్చకులు కప్పగంతుల నాగరాజు శర్మ, ఆలయ పాలకమండలి సభ్యులు బచ్చు రాజేంద్రప్రసాద్, నరాల జంగయ్య యాదవ్, సోమ రవీందర్ రెడ్డి, కాల్య స్వాతి, భక్తులు పడిగెల ప్రదీప్, దేవరకొండ నరసింహ చారి, కానుగంటి ప్రేమ్ కుమార్ కాల్య నాగరాజు,దర్గాయి దేవేందర్,భీష్మ శర్మ,క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి కూలీలకు గరిష్ట వేతనం లభించేలా చూడాలి

### పీడి శేఖర్‌రెడ్డి

*మిర్యాలగూడ, జనవరి 4 ప్రభాతవార్త*



ఉపాధి హామీ కూలీలకు డిమాండ్‌కు అనుగుణంగా పనులు కల్పిస్తూ నిర్ణీత సమయంలో పనులు చేయిస్తూనిర్ధిష్టమైన కొలతలతో గరిష్ట వేతనం లభించేలా చూడాలని జిల్లా గ్రామీణాభివృద్ది సంస్థ పథక సంచాలకులుఎడవెల్లి శేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం మిర్యాలగూడ మండల పరిషత్ సమావేశమందిరంలో క్లస్టర్ సమావేశంలో ఈపిడి బాలకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన 8 మండలాల ఉపాధి హామీ ఉద్యోగులు,సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో అయన మాట్లాడుతూ జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలల్లో లేబర్ రిపోర్టింగ్‌ను క్రమంగాపెంచాలన్నారు. స్థానిక వనర్స రీలలో లక్ష్యాలకు అనుగుణంగా బ్యాగ్ ఫీలింగ్స్ చేపట్టి, ప్రతి గ్రామపంచాయతీలో గల వననర్స రీలో1000 తాటి, ఈత మొక్కలతో కలిపి అన్ని రకాల మొక్కలను పెంచాలని, పని ప్రదేశంలో రెండుసార్లు ఫోటో క్యాప్చరింగ్ చేపట్టాలన్నారు.కమ్యూనిటీ, అవెన్యూ, బండి ప్లాంటేషన్లో ఈత, తాటి మొక్కలను నిర్ధిష్ట శాతంలో నాటాలన్నారు. ఉపాధి హామీ కూలీలకు వేతనాలువెంటనే చెల్లించేలా క్షేత్రస్థాయి సిబ్బంది పనిచేయాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, ప్రభుత్వం మార్గదర్శకాలు అనుగుణంగా నిర్ధిష్ట లక్ష్యాలను చేరుకునేలా పనిచేయాలన్నారు. మండలస్థాయి ఉపాధి అధికారులు క్షేత్రస్థాయిలో తరచూ పనుల పర్యవేక్షణచేయాలన్నారు. సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ లక్ష్య సాధనలో పురోగతి సాధించాలన్నారు. అనంతరం సోమరిగూడెం నిడమనూరుక్షేత్ర సహాయకుడు బాలకృష్ణ, పంచాయతీకార్యదర్శి సతీష్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు పథక సంచాలకులు నవీన్‌కుమార్,మిర్యాలగూడ ఎపిఓ కళావతి, వివిధ మండలాల ఎపిఓలు, టెక్నికల్ అసిస్టెంట్లు రాజేశ్వరి, రేణుక, పురుషోత్తం, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

# భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రెవిన్యూ సేవలు వేగవంతం చేస్తాం

### -అదనపు తహశీల్దార్ కార్యాలయం ప్రారంభం

### -మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయన్‌అమిత్

*మిర్యాలగూడ, జనవరి 4 ప్రభాతవార్త*



పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించి..ప్రజలకు అవసరమైన రెవిన్యూ సేవలను వేగవంతం చేస్తావ ని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ అన్నారు. శనివారం మిర్యాలగూడ తహశీల్దార్ అదనపు కార్యాలయాన్ని తహశీల్దార్ హరిబాబుతో కలిసిప్రారంభించారు. భవన నిర్మాణ దాత స్వర్గీయ గుడుగుంట్ల వెంకటయ్య పేరు మీద వారి కుమారులు గణేష్, సుబ్రహ్మణ్యం, అల్లుడు రఘు సహకారంతో నిర్మించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం రెవిన్యూ సమస్యలకు శాశ్వతంగా పరిష్కారం చూపే దిశగా కొత్త చట్టంఅమలుకు శ్రీకారం చుట్టిందన్నారు. కుటుంబాల, స్నేహితుల, బంధువుల మధ్య దూరాన్ని పెంచే భూ సమస్యలపై అధికార యంత్రాంగం అప్రమత్తమై మరోసారి సమస్య రాకుండా పరిష్కరించాలని కోరారు. రైతుల ఇబ్బందులను తొలగించడంతో పాటు ప్రభుత్వ భూముల రక్షణ చర్యలుచేపడుతున్నట్లు చెప్పారు. అనంతరం దాతల కుటుంబ సభ్యులను, మిల్లర్స్ ప్రతినిధులను సబ్ కలెక్టర్, తహశీల్దార్‌లు శాలువాలతో ఘనంగాసత్కరించారు. ఈ కార్యక్రమంలో డిఏఓ శ్రీనివాస్‌శర్మ, తహశీల్దార్లు జవహర్‌లాల్, సురేష్, మున్సిపల్ కమిషనర్ యూసుఫ్, డిప్యూటి తహశీల్దార్ కల్పన, రైస్‌మిల్లర్స్ రాష్ట్ర నాయకులు కర్నాటి రమేష్, రైస్ మిల్లర్స్ అధ్యక్ష, కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), పారిశ్రామికవేత్త గుడిపాటి నవీన్, ప్రముఖ రైస్‌మిల్లర్స్ రంగా శ్రీధర్, టూటౌన్ సిఐ నాగార్జున, అర్‌ఐలు ఠాగూర్ రామకృష్ణ, సత్యనారాయణ, దొంగరి సతీష్, సివిల్‌సప్లయ్ అర్‌ఐ సురేందర్‌సింగ్, సీనియర్ అసిస్టెంట్ జమాల్, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




---

# పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### -మండల పశువైద్యాధికారిణి డాక్టర్ దుర్గారమాదేవి

*మిర్యాలగూడ, జనవరి 4 ప్రభాతవార్త*

పశుగణాభివృద్ది సంస్థ, పశుసంవర్ధకశాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పశువైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగంచేసుకోవాలని మిర్యాలగూడ మండల పశువైద్యాధికారిణి డాక్టర్ నాయిని దుర్గారమాదేవి అన్నారు. శనివారంమిర్యాలగూడ మండలం ముల్కలకాలువ గ్రామంలో పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి 52గేదెలకు పలు రకాల వ్యాధులను గుర్తించి వైద్యాన్ని అందించడంతో పాటు 33 దూడలకు నట్టల నివారణ మందులను తాగించారు. ఈ కార్యక్రమంలో విఎల్‌ఓ వెంకటేశ్వర్లు,విఏలు శ్రీకాంత్, సుబానా, గోపాలమిత్ర సూపర్‌వైజర్లు శివారెడ్డి, వెంకట్‌రెడ్డి, ప్రభాకర్, విజయేందర్, దైద శ్రీను, సందీప్, హరికృష్ణశ్రీను తదితరులు పాల్గొన్నారు.



---

# నిఘా నేత్రాల ఏర్పాటుతో నేర నియంత్రణ సీఐ జనార్దన్ గౌడ్.

*త్రిపురారం. ప్రభాతవార్త:*




నేర నియంత్రణ, పరిశోధనలో నిఘా నేత్రాల పాత్ర కీలకమని హాలియా పోలీస్ వలయాధికారి జనార్దన్ గౌడ్ అన్నారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో పలువురు వర్తక, వ్యాపారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేర నియంత్రణ పరిశోధనలో ప్రతి నిఘానేత్రం 100 మంది పోలీసులతో సమానమని, వాటి ఏర్పాట్ల ఆవశ్యకతను వారికి వివరించారు. శాంతి భద్రతల పరిరక్షణతో పాటు, సైబర్ నేరాల నియంత్రణ, మాలికద్రవ్యాల వినియోగం, విక్రయం, వ్యవస్థీకృత నేరాల అదుపులో పోలీసులకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ప్రతి పౌరుడు యూనిఫామ్ లేని పోలీస్ అని, మహిళలపై జరుగుతున్న అకృత్యాల నియంత్రణ, ర్యాగింగ్, ఈజ్ టి ఈవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ తదితర నేరాల నియంత్రణ కు పోలీసులకు సమాచారం ఇచ్చి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ. వై.ప్రసాద్, సిబ్బంది వ్యాపారులు తదితరులున్నారు.

---

## మిర్యాలగూడ వార్త

# సమస్యల పరిష్కారానికై సంఘటితంగా పోరాడుతాం

### -టిజిఈఈయు-327 డివిజన్ కార్యదర్శి రాజేశ్వరరావు

*మిర్యాలగూడ, జనవరి 4 ప్రభాతవార్త*



విద్యుత్ ఉద్యోగుల న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు సంఘటితంగా పోరాడుదామని ఐఎన్‌టియుసి అధ్వర్యంలోసంఘం (టిజిఈఈ-327) మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి పి.రాజేశ్వరరావు అన్నారు. సంఘం డైరీ అవిష్కరణలోభాగంగా శనివారం అయన అధ్వర్యంలో ఛలో గద్వాల కార్యక్రమాన్ని ర్యాలీగా నిర్వహించారు. సంఘ సభ్యుల ందరూస్థానికంగా ఏర్పాటు చేసిన వాహనాల్లో బయలుదేరే కార్యక్రమానికి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్ర ˆమంలోఅ మర్‌కుమార్‌రెడ్డి, రవి, గోపాల్‌రెడ్డి, ఎల్లయ్యచారి తదితరులు పాల్గొన్నారు

# అర్‌వోఎఫ్‌అర్ రైతులకు న్యాయం చేయాలని వినతి

*మిర్యాలగూడ, జనవరి 4 ప్రభాతవార్త*

దామరచర్ల మండలం యాదాద్రిథర్మల్‌పవర్ ప్లాంట్ క్రింద అర్‌వోఎఫ్‌అర్ భూములు కోల్పోయిన రైతులకు న్యాయంచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శనివారం బాధితులు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌కు వినతిపత్రాన్నిసమర్పించి మాట్లాడారు. వీర్లపాలెం శివారుసౌత్‌తండా రైతులకు అర్‌ఓఎఫ్‌అర్ కింద పట్టాలిచ్చిన ప్రభుత్వం పవర్‌ప్లాంట్ కోసంతిరిగి భూములను సేకరించినట్లు పేర్కొన్నారు. భూ సేకరణ సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ప్రతి రైతు కుటుంబానికి ప్లాంట్‌లో ఉద్యోగం ఇస్తామన్న హామీ మేరకు మాకు ఉద్యోగాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు బాలునాయక్, చందు, రాములు, వెంకటేశ్వర్లు, సైదా, మాన్య, గోపి, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### -ప్రిన్సిపల్ తెడ్ల ధనుంజయ

*మిర్యాలగూడ, జనవరి 4 ప్రభాతవార్త*



ర్యాగింగ్, సైబర్ నేరాలు, ఈవ్‌టిజింగ్ అన్‌లైన్ మోసాలపై విద్యార్థినిలు యువత అప్రమత్తంగా ఉండాలనివిజేత డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ తెడ్ల ధనుంజయ అన్నారు. స్థానిక విజేత డిగ్రీ కళాశాలలో షీటీమ్ ఏఎస్ఐ తబితా ఈవ్‌టిజింగ్, ర్యాగింగ్‌తదితర వ్యవస్థీకృత నేరాలపై నిర్వహించి సమావేశంలో అయన మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల వల్ల వచ్చే ప్రమాదాలు, వేధింపులు,అపరిచిత ఫోన్‌కాల్స్, లోన్, బెట్టింగ్‌యాప్స్ లో దూరంగా ఉండాలని కోరారు. ఏఎస్ఐ తబితా మాట్లాడుతూ ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్ నేరమని,ర్యాగింగ్ విష సంస్కృతిని పారదోలేందుకు అందరూ అవగాహనతో కృషి చేయాలన్నారు. కళాశాలలో యాంటి ర్యాగింగ్, డ్రగ్స్ కంపెనీ ఏర్పాటుచేసి వాటి బారిన పడకుండా చూడాలన్నారు. తాత్కాలిక అనందం కొరకు చేడు వ్యసనాల బారినపడి జీవితాన్ని నాశనంచేసుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యేచే పి ఆర్ టి యు డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

*తిరుమలగిరి జనవరి 4 ప్రభాతవార్త.*

పిఆర్టియు టీఎస్ నూతన సంవత్సర డైరీ క్యాలెండరు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలుచే శనివారం నాడు సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల కేంద్రంలో వారి క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అతిపెద్దదైన పిఆర్టియు సంఘం ఎల్లవేళలా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ముందంజలో ఉంటూ కృషి చేయడం అభినందనీయమన్నారు నూతన సంవత్సరంలో ఉపాధ్యాయులందరూ వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తూ మంచి పేరు ప్రఖ్యాతలు సాధించి విద్యాభివృద్ధికి కృషి చేయాలని



కోరారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తంగెళ్ల జితేందర్ రెడ్డి , తీగల నరేష్ మరియు , తిరుమలగిరి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కసిరెడ్డి అశోక్ రెడ్డి , భూక్యా లక్ష్మణ్ మరియు రాష్ట్ర , జిల్లా , మండల కార్యవర్గ సభ్యులు , ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరు చుక్కలతో అందులకు ప్రత్యేక లిపి

*ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)*

ఆరు చుక్కలతో అందుల కోసం ప్రత్యేక లిపిని కనిపెట్టి అందుల జీవితాల్లో వెలుగులు నింపిన మహనుభావుడు లూయిస్ బ్రెయిల్ అని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో లూయిస్ బ్రెయిల్ 216 వ జన్మదిన వేడుకల లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు పాల్గొని జ్యోతి ప్రజ్వలాన చేసి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ చీకట్లో లాంతరు లేకుండా మనం నడవాలంటే భయం భయం గా ఒక్కొక్క అడుగు వేస్తూ నడుస్తాం కానీ అంధులు నిత్యం చీకటి తోనే గడుపుతారని అలాంటి వారి ఆశలను, ఆశయాలను తీర్చుటకు ప్రపంచాన్ని జయించుటకు ఒక్క లిపి ఉండాలని తపించి బ్రెయిల్ లిపిని కనిపెట్టిన మహనీయుడు లూయిస్ బ్రెయిల్ అని తెలిపారు. ఆరు చుక్కలతోనే ప్రపంచం లోని అన్ని భాషలు నేర్చుకునేవిధంగా బ్రెయిల్ లిపిని తీర్చిదిద్దటం లూయిస్ బ్రెయిల్ కి మాత్రమే సాధ్యం అయిందని అన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో అంధుల కోసం బ్రెయిల్ లిపి లో ఈ వి యం ద్వారా ఓటు వేసే హక్కు కల్పించి ప్రజాప్రతినిధులను ఎన్నుకునే అవకాశం కల్పించటం జరిగిందని తెలిపారు. దురదృష్టవశాత్తు పుట్టుకతోగానీ, అనుకోని సంఘటనల వల్ల అంధత్వం రావటం చాలా బాధాకరమని అంధత్వం ఉందని మనో ధైర్యాన్ని కోల్పోకుండా సమాజం లో తక్కువ అనే భావన లేకుండా ధైర్యంగా ఉంటూ పది మందికి ఉపాధి కల్పించే స్థాయి కి ఎదగాలని ఆకాంక్షించారు. అంధత్వం ఉన్నప్పటికీ పలువురు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించటం అలాగే వివిధ రంగాలలో ఉన్నత స్థాయి కి ఎదగటం చాలా అభినందనీయమని



తెలిపారు. అంధత్వం లోపం కాదని ఉత్తమ ప్రతిభ చూపెట్టిన పలువురు ఉద్యోగులను జిల్లా అదనపు కలెక్టర్ సన్మానించారు. కుడకుడ యం పి పి ఎస్ కి చెందిన ఉపాధ్యాయుడు రవీందర్ మాట్లాడుతూ అంధులు విలువలతో ఒక్కరి మీద ఆధారపడకుండ స్వతంత్రంగా బ్రతకాలని అప్పుడు సమాజం మానవతా దృక్పధం తో సహాయం చేస్తారని తెలిపారు. జిల్లా బ్లైండ్ అసోసియేషన్ అధ్యక్షులు ఐలాపురం యం పి ఎస్ స్కూల్ టీచర్ సోమయ్య మాట్లాడుతూ పట్టుదల తో ఏదైన సాధించవచ్చని, పెన్ పహాడ్ ఉన్నత పాఠశాల జూనియర్ అసిస్టెంట్ వెంకటయ్య అంధుల గొప్పతనం గురించి పాట పాడి ఉత్సాహ పరిచారు. ఇమంపేట మోడల్ స్కూల్ గణితం మాస్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ అంధులు అన్ని అవకాశాలు ఉపయోగించుకుంటూనారని ప్రస్తుతం సాఫ్ట్ వేర్ జాబ్ లలో కూడా రాణిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి నరసింహరావు, జిల్లా ఎస్ సి సంక్షేమ అధికారి లత, మెప్మా పి డి రేణుక , జిల్లా శిశు, మహిళా, వికలాంగుల సంక్షేమ శాఖ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే అవార్డు రాష్ట్రస్థాయి అవార్డుకు కృష్ణ భవాని

*తిరుమలగిరి జనవరి 4 ప్రభాతవార్త.*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన మరియు బీసీ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు, సావ ాజిక సంఘ సేవక ురాలు. 194వ రాష్ట్రస్థాయి జయంతి ఉత్సవాల్లో భాగంగా సావిత్రిబాయి పూలే



రాష్ట్రస్థాయి అవార్డును తిరుమలగిరి మున్సిపాలిటీ కి చెందిన పోలీసు శాఖలో పనిచేస్తున్న ఆనంతుల కృష్ణభవాని కి బీసీ మహిళ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు, సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్, మనీ మంజరి గారి చేతుల మీదుగా ఈ రాష్ట్ర స్థాయి అవార్డులు అందజేయడం జరిగినది. అవార్డు గ్రహీత అనంతుల కృష్ణ భవాని మాట్లాడుతూ... మహిళల సంక్షేమం, అభ్యున్నతికి ఎల్లవేళలా కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈ అవార్డులకు కృషి చేసిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ మరియు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నూరి రాంప్రభు రాష్ట్ర కమిటీ బీసీ మహిళా సంక్షేమ సంఘం సభ్యులకు.. కృష్ణభవాని కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రైవేట్ మహిళా ఉపాధ్యాయులకు సత్కారం

*మోతె, జనవరి4, ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో, శాంతినికేతన్ పాఠశాలలో శనివారం తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని ప్రైవేటు మహిళా ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిపిటిఎల్ఎఫ్ జిల్లా కన్వీనర్ జె. నరసింహారావు పాల్గొని మా ట్లాడుతూ ప్రైవేట్ ఉపాధ్యా యుల సంక్షేమం కోసం ఉపాధ్యాయ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయ ాలని, వారికి గుర్తింపు కార్డు లు, ప్రభుత్వ పథకాలలో రిజర్వేషన్లు అమలు చేయాలని, కార్డు లు, ప్ర భ త్వ పథకాల ప్రయోజనాలు పొందేలా రిజర్వేషన్ కల్పించాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశార ు. ప్రైవేట్ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రభుత్వం నుండి మద్దతు అవసరమని, వారి హక్కులకోసం



నిరంతరం పోరాడుతామని అన్నారు. ఈ కార్య్ర కమం లో ఎస్. నరసయ్య, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ నాగేశ్వర్‌రావు, అనిల్, శాంతినికేతన్ ప్రిన్సిపాల్ రాములు, యల్లయ్య, ఉప్పయ్య, మహిళా ఉపాధ్యాయులు ఉదయశ్రీ, స్వప్న, మౌనిక , శ్రీలత, గౌతమి, ప్రసన్న, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలనిమున్సిపల్ కార్మికుల ధర్నా

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*

తెలంగాణా మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాపితంగా అన్నీ మున్సిపల్ కార్యాలయాల ఎదుట జరుగుతున్న ధర్నాల్లో భాగంగా శనివారం నాడు స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు...ఈ సందర్భంగా మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నెమ్మాది వేంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాపితంగా మున్సిపాలిటీ లో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు కనీస వేతనం అమలు చేయకుండా వెట్టి చాకిరీ చేయించుకుంటూ కొత్తగా వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వము కార్మికుల ఎడల సవితి తల్లి ప్రేమ చూపుతుందని ఆయన అన్నారు... కనీసం కార్మికులు బ్రతకటానికి 26 వేలు ఇవ్వాలని దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును పాలకులు అమలు చేయక పోవడం ఏమిటని నెమ్మాది ప్రశ్నించారు...... సూర్యాపేట మున్సిపాలిటీ లో పిఎఫ్ సవంత్సర కాలం నుండి చేయకుండ కమిషనర్ తాత్సారం చేస్తున్నారని, రాత్రి పూట 13 మంది సూర్యాపేట మెయిన్ రోడ్డులు మీద పారిశ్యద్ధ పనులు చేయటం వల్ల ప్రమాదాలు జరిగిన పట్టించుకునే నాధుడే కరువయ్యాడనీ వారికి సరైన వైద్యం అందక ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు... మున్సిపల్ కార్యాలయం లో పనిచేసే ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులకు



కేటగిరి వారీగా వేతనాలు పెంచాలని నెమ్మాది డిమాండ్, సవంత్సరానికి రెండు జతల బట్టలు చెప్పులు నూనే సబ్బులు ఇవ్వాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, ప్రమాద భీమా గుర్తింపు కార్డులు, ఇవ్వాలని, అర్హులైన వారికి జావాన్ పోస్టులు ఇవ్వాలని, పారిశ్యుద్ధ పరికరాలు ఇవ్వాలని, పండుగ పూట సెలవులు ఇవ్వాలని తదితర అంశాలపై కూడిన విన్నతి పత్రం కమిషనర్ శ్రీనివాస్ కు అందజేశారు... ఈ కార్యక్రమము లో మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వోగోటి దశరథ, మాజీ రాష్ట్ర కమిటి సభ్యులు చాగంటి రమణ, కార్యదర్శి శివ, ఎల్లమ్మ, పాండు, సామ్యూషన్, వెంకన్న, ధనమ్మ, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యతను ఇస్తుంది

*ఎమ్మెల్యేనాగారం జనవరి 4 ప్రభాతవార్త*

ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యతనిస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. శనివారం నాగారం మండల కేంద్రంలో క్రాంతి యువజన సంఘం 25 వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించే ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రికెట్ క్రీడలను ప్రారంభించి మాట్లాడుతూ క్రీడలు దేహ దారుఢ్యానికి దోహదపడతాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహిస్తుందని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని అన్నారు. యువజన సంఘం ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా క్రీడలు నిర్వహించడం గర్వించదగ్గ విషయమని అన్నారు. యువకులు విద్యార్థులు క్రీడలతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. క్రీడలతో స్నేహభావన్ని పెంపొందించుకోవచ్చని అన్నారు. అనంతరం క్రీడల నిర్వహణకు 50వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తోడుసు లింగయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు కడియం పరమేశ్వర్ కడారి యాదవ రెడ్డి కన్నెబోయిన వెంకట భిక్షం కూరం వెంకన్న మంగధడ్ల దశరథ చిప్పలపెల్లి మల్సూర్ యల్మకంటి సోమయ్య వెంకన్న యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల ప్రతాప్ క్రాంతి యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు చిప్పల పెల్లి విక్రమ్ అధ్యక్షులు చిప్పల పల్లి చిరంజీవి ఉపాధ్యక్షులు చిప్పల పెల్లి ఉపేందర్ దేవరకొండ మురళి దున్నపోతుల చంద్రశేఖర్ చిప్పలపెల్లి మల్లేష్ చిప్పలపెల్లి గిరి చిప్పలపెల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## నేడు ఎమ్మెల్యే పద్మావతి రాక

*మోతె, జనవరి4, ప్రభాతవార్త:*



స్థానిక ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి ఆదివారం మండలంలో పర్యటించనున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలనుండి 11 గంటలవరకు సర్వారం, రావికుంట తండా గ్రామాలలో అంతర్గత రహదారుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని సన్మానించిన మాజీ ఎంపీటీసీ

ఆలేరు ,జనవరి 4 ప్రభాతవార్త

ఆలేరు మండలం టంగుటూరు గ్రామ పద్మశాలి సంఘం నూతన కమిటీ, సభ్యులను టంగుటూరు మాజీ ఎంపీటీసీ జూకంటి అనురాధ అనిల్ ఆధ్వర్యంలో శనివారం రహదారి బాంగ్లాలో ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మండల అధ్యక్షులు సామల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు అమృతం నరసింహులు, చింతకింది బలరాం, గుండు బిక్షపతి, ప్రధాన కార్యదర్శి అంకం రాజు, కోశాధికారి అంకం మల్లేశం, కార్యదర్శులు ఎలగందుల రాముఋషి, కుర్రి మార్కండేయ, ప్రచార కార్యదర్శి, ఎలగందుల సిద్దులు, కార్యవర్గ సభ్యులు బేతి నరేందర్, రచ్చ ఆంజనేయులు, చింత కింది నరసింహులు, మదూరి యాదగిరి, మదూరు పుండరీకం, ఎలగందుల రాజు, గౌరవ సలహాదారులు, దాసి శంకర్ రిపోర్టర్, కటకం వెంకటేష్, సీసా శ్రీహరి, ఎలగందుల లక్ష్మీ



నరసయ్య, నోముల వాసుదేవ్, రచ్చ రాంనర్సయ్యలు టంగుటూరు గ్రామ పద్మశాలి సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులు ఎలగందుల లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు అందె రాములు, ప్రధాన కార్యదర్శి ఎలగందుల వెంకటేశ్వర్లు, కోశాధికారి సామల సత్యఋషి, సహాయకార్యదర్శి దాసి ఏసుఋషి, డైరెక్టర్లు ఎలగందుల ఉమాఋషి, ఎలగందుల విష్ణు, చింతకింది రమేష్, గణపురం నరసింహులు, ఎలగందుల వెంకటేశ్వర్లు, ఎలగందుల నాగరాజు, ఉప సర్పంచ్ నిలా రామన్న , కేశవులు , శ్రవణ్ ,శేఖర్ రమేష్, శ్రీను గ్రామ పెద్దలు మరియు పద్మశాలి సంగం జిల్లా నాయకులు బేతి రాములు,బింగి నర్సింహులు, పశికంటి శ్రీను పాల్గొన్నారు.




# ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

తుర్కపల్లి, జనవరి 4 ప్రభాతవార్త



తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలో గల విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో శనివారం మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్స్ కౌసల్య దశరథ దంపతులు, పాఠశాల పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయురాలను ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ప్రతిమ, ప్రిన్సిపల్ సకినాల వెంకటేశ్వర ప్రసాద్, ఉపాధ్యాయురాలు సంతోషి, రాధా, శిరీష, శైలజ, రాజేశ్వరి, లావణ్య, కల్పన, జకియా, విద్యార్థులు పాల్గొన్నారు

# రేట్ల ఒప్పంద జీవోను వెంటనే విడుదల చేయాలి

ఆలేరు, జనవరి 4 ప్రభాతవార్త

ఒప్పంద జీవోను వెంటనే విడుదల చేయాలని డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుల శంకర్ అన్నారు. శనివారం ఆలేరు పట్టణ కేంద్రంలోని సివిల్ సప్లై గోదాం వద్ద ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో 4వ రోజు నిరవధిక సమ్మె సంఘీభావం తెలిపారు.. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. క్వింటాలకు 26 రూపాయల నుండి 29 రూపాయలు పెరిగిన రేట్లు జనవరి 1 24 నుండి అమలు చేస్తూ ఏరియాస్ తో కలిపి చెల్లించాలని, హమాలీ కార్మికులకు స్వీపర్లకు 10 లక్షల జీవిత బీమా సౌకర్యం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పల్లె శ్రీనివాస్, కొరటూరు శ్రీనివాస్, పల్లె



వెంకటేష్, గజరాజు సంపత్, బండ్రు సంపత్, చంద్రయ్య, రమేష్, రాయపురం మహేష్, రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు దూదల రోశయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు గుజ్జ అశోక్, వంగరి శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ ఉద్యాన ఉత్సవాలకు బయలుదేరిన రైతులు

ఆలేరు, జనవరి 4 ప్రభాతవార్త



మేడ్చల్ జిల్లా బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో వ్యవసాయ ఉద్యాన ఉత్సవాలకు ఆలేరు మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులు శనివారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించే విధంగా వివిధ పంటలకు సంబంధించిన అంశాలు మొక్కల పెంపకం పై ఏర్పాటు చేసిన 50 స్టాళ్లను చూసి స్టాల్లో గల వివిధ అధునాతన వ్యవసాయ పద్ధతులపై అవగాహన పొందడమే కాకుండా వారికి ఉన్న సందేహాలను నివృత్తి చేసుకుంటారని అన్నారు రైతు సాధికార సమితి కమ్యూనిటీ సహజ వ్యవసాయ సైంటిస్టులు రైతులకు సహజ వ్యవసాయం సుస్థిర ఆర్టికల్చర్ ఇబ్రో నిక్స్ సేంద్రీయ వ్యవసాయ విధానము ఆయిల్ ఫామ్ సాగు ఆఫ్ సీజన్లో కూరగాయల సాగు డ్రై ఫ్లవర్స్ సాంకేతికత వంటి అంశాలను వివరిస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఈవోలు నాగార్జున శివకుమార్ రైతులు సత్య రాజయ్య, శ్రీనివాస్, సిద్దులు, దూదల సాగర్, మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# వేణుగోపాల సీతారామచంద్రస్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు

### రామాలయంలో హనుమంతు సేవ

హుజూర్ నగర్ టౌన్, జనవరి 4, ప్రభాతవార్త:



హుజూర్ నగర్ పట్టణంలోని శ్రీ వేణు గోపాల సీతారామ చంద్ర స్వామి దేవాలయంలో ధనుర్మాసో త్స వాలలో భాగంగా శనివారం ఉత్స వ మూర్తులను హనుమం త వాహనం పై భక్తులే బోయిలు గా ఆలయ ప్రదక్షణ కార్యక్రమం వైభవంగా జరిగింది. అలాగే ప్రాతఃకాలంలో భక్తుల గోత్రనామాలు, శ్రీ విష్ణు సహస్రం, గోదా, రామానుజ అష్టోత్తరాలతో గోదాదేవి మూలవరులకు పంచామృతాలతో, పంచసూక్తలతో అభిషేకం జరిపి పట్టు వస్త్రాలు పూలు, పూల మాలలతో అలంకరించి పూజలు చేశారు. క్షేత్రపాలకుడైన ఆంజనేయ స్వామి వారికి తమలపాకులతో సహస్రనామ పూజ చేశారు. కార్యక్రమంలో అన్నమయ భజనమండలి అధ్వర్యంలో పాడిన భక్తి గీతాలు,పాటలు భక్తులను అలరించాయి ఈ కార్యక్రమంలో ఈఓ గుజ్జుల కొండారెడ్డి, అర్చకు లు మురళి కృష్ణమా చార్యులు, భాస్కరాచార్యులు, స్థానాచా ర్యులు ఆలయ అభివృద్ధి సమితి సభ్యులు గుండా రమేష్, కోట సూర్యప్రకాష్ రావు, పొనుగుపా టి అశోక్, నందయ్య, వంకాయ ల పద్మ, పిచ్చమ్మ భారతమ్మ పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు

# ఇరుముడి కట్టుకొని శబరి యాత్రకు బయలుదేరిన స్వాములు

తుర్కపల్లి, జనవరి 4 ప్రభాతవార్త



తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయ ఆవరణలో పత్తిపాటి రామారావు గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు ఇరుముడి కట్టుకొని శబరి యాత్రకు బయలుదేరి వెళ్లారు ఈ కార్యక్రమంలో గురుస్వాములు పత్తిపాటి హనుమంతరావు, పత్తిపాటి ఆనంద్, బోడ నవీన్ కుమార్ ,కట్కూరి రాజు, పత్తిపాటి సునీల్ , పుట్ట ఆంజనేయులు, ఉప్పు పెద్దిరాజు ,మడిగే వెంకటస్వామి, పల్లె నరేష్ ,సాగర్ల పరమేష్ ,పత్తిపాటి సాయి, పాముల బాలకృష్ణ ,వేముల మల్లేష్, బొల్లారం రవి, బండారి కనకరాజు ,కొండపాక నరసింహ, లింగాల నరసింహ, ఆదిమూలం రాజేష్ ,వంగాల ఉదయ్, రాసాల బలేష్ ,కలకుంట్ల శ్రీకాంత్, తునికి సాయి, కిరణ్, రామారావు, పెండెం గణేష్ ,బొల్లారం రంజిత్, బండారి నర్సింలు, ఎడవల్లి ఆంజనేయులు, వెంకటేష్ ,వెంకట్రావు, తిరుపతయ్య, సతీష్, శ్రీనిధి, వందన, తదితరులు పాల్గొన్నారు

# పడకేసిన పారిశుద్ధ్యం, పట్టించుకోని అధికారులు

మాడుగులపల్లి, జనవరి 04 ప్రభాతవార్త:

గ్రామాలలోని ప్రజలకు నీటి కొరత లేకుండా చూడాలని, మురుగు నిలువలు లేకుండా చూడాలని, పంచాయితీ సిబ్బంది విధుల పట్ల అలసత్వం వహించవద్దని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పదే పదే చెబుతున్న మాడుగులపల్లి మండలంలోని చిరుమర్తి గ్రామంలో పంచాయతీ సెక్రటరీ, పంచాయతీ సిబ్బంది పరిస్థితి అందుకు భిన్నంగా ఉందంటూ చిరుమర్తి గ్రామ ప్రజలు వాపోతున్నారు. మండలంలో చిరుమర్తి గ్రామంలో గత 8





నెలలుగా మురుగు కాలువలు తీయడం లేదని,దీంతో చెత్త చెదారం,రోడ్లపై మురుగు నీరు పారడం జరుగుతుంది దీనితో విపరీతంగా దోమలు విషజ్వరాలు వస్తుండడంతో కొందరు యువకులు విషయాన్ని పంచాయితీ సెక్రటరీకి తెలుపగా అది నా గ్రామ పంచాయితీ కాదని, నా పనులు నాకే సరిపోతున్నాయని, నేను జస్ట్ మీ గ్రామానికి ఇంచార్జ్ మాత్రమేనని, నేను ఇవన్నీ ఎక్కడ..! చూడాలంటూ నిర్లక్ష్యంగా గా సమాధానమిస్తున్నాడని గ్రామస్తులు తెలిపారు.గ్రామంలో ఇండ్ల మధ్యలో, ఎక్కడ చూసిన మురుగు నిల్వలతో దుర్వాసన, దోమలు, జ్వరాలు, వస్తున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు, ఇప్పటికైనా అధికారులు మేలుకొని ఈ సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తులు కోరతున్నారు.

# రేట్ల ఒప్పంద జీవోను వెంటనే విడుదల చేయాలి

ఆలేరు, జనవరి 4 ప్రభాతవార్త

ఒప్పంద జీవోను వెంటనే విడుదల చేయాలని డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుల శంకర్ అన్నారు. శనివారం ఆలేరు పట్టణ కేంద్రంలోని సివిల్ సప్లై గోదాం వద్ద ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో 4వ రోజు నిరవధిక సమ్మె సంఘీభావం తెలిపారు.. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. క్వింటాలకు 26 రూపాయల నుండి 29 రూపాయలు పెరిగిన రేట్లు జనవరి 1 24 నుండి అమలు చేస్తూ ఏరియాస్ తో కలిపి చెల్లించాలని, హమాలీ కార్మికులకు స్వీపర్లకు 10 లక్షల జీవిత బీమా సౌకర్యం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పల్లె శ్రీనివాస్, కొరటూరు శ్రీనివాస్, పల్లె వెంకటేష్, గజరాజు సంపత్, బండ్రు సంపత్, చంద్రయ్య, రమేష్, రాయపురం మహేష్, రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు దూదల రోశయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు గుజ్జ అశోక్, వంగరి శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవెంకటేశ్వరుని సన్నిధిన ఘనంగా విష్ణు సహస్రనామ పారాయణములు

మేళ్లచెరువు జనవరి 4 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా విష్ణు సహస్రనామ పారాయణములు, 20వతిరుప్పావై పాశురపఠనం, పారాయణములు, అమ్మవార్లకు అష్టోత్తర శతనామ కుంకుమార్చనలు, అభిషేకములు, హారతులు, దైవ నామస్మరణ భజనలు, పల్లకీ సే వలు, హారతులు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. స్థానిక శ్రీరామమందిరంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, రేవూరులో వేంచేసియున్న శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో, కందిబండలో వేంచేసి యున్న శ్రీభూనీళ సమేత చెన్నకేశవస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న కోదండ రామాలయంలో, వేణుగోపాలస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్స వ కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కార్యనిర్వహణ అధికారులు గుజు జ్జల కొండారెడ్డి, నాగెళ్ల శంభిరెడ్డి, ఆలయాల అర్చకులు నరగిరినా ధుని



రంగభట్టరాచారు ్యలు, తరుణ్‌దత్, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ శర్మ, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవ ాచార్యులు, వేదాంతం వరప్రసాదాచార్యులు, తిరునగరు వెంకటకే శవాచార్యులు, శ్రీనివాసాచార్యులు, లక్ష్మినర్సింహా చార్యులు, జోష్యుల శ్రీరామ చంద్రమూర్తి, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, బొర్రా రాజగోపాలంతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మఇండ్లఎంపికపారదర్శకంగా చేయాలి

నేరేడుచర్ల డిసెంబర్ 4 ప్రభాతవార్త



ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేయాలని నేరేడుచర్ల మండల సిపిఎం కార్యదర్శి సిరికొండ శీను కోరారు. శనివారం నేరేడుచర్లలోని అరి బండి భవన్ లో నిర్వహించిన సిపిఎం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజలు దీర్ఘ కాలం నుండి ఎదురు చూస్తున్నారని, ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన హామీలో భాగంగా ఇల్లు లేని పేదలకు ఇండ్ల నిర్మాణాన్ని పూర్తిచేయాలనికోరారు. నియోజకవర్గానికి పదివేల ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల కు నేటికీ బిల్లులు రాలేదని, ప్రభుత్వం వెంటనే వాటికి కూడా బిల్లులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇంటి స్థలం లేని ప్రజలు ఎక్కువగా ఉన్నారని ప్రభుత్వం తక్షణమే భూమి కొనుగోలు చేసి ఇంటి స్థలం లేని పేదలకు ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటిని వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ సమావేశానికి మచ్చ సోమయ్య అధ్యక్షత వహించగా సిపిఎం నాయకులు అల్వాల శ్రీధర్, చలసాని అప్పారావు, బుడిగ ధనుంజయ, పరిషన బోయిన సైదులు, బొప్పన విలోచనారాణి, శ్రీనివాసు, ఆరే వెంకటయ్య, పాలకూర రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే జీవితం ఎందరికో ఆదర్శం

మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లీశ్వరి

హుజూర్ నగర్ టౌన్, జూన్ 4, ప్రభాతవార్త :

సావిత్రిబాయి పూలే జీవితం ఎందరికో ఆదర్శమని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లీశ్వరి అన్నారు. హుజూర్ నగర్ పట్టణంలోని అరుణ అసఫ్ అలీ భవన్లో జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి ఏడాది జనవరి 3 వ తారీఖున మహిళ ఉపాధ్యాయ దినోత్స వంగా జరుపుకోవాలని ఉత్తర్వులు జారీ చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. సామాజిక



ఉపాధ్యాయురాలిగా బాలిక విద్య కోసం ఆమె ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ లలిత, బండి ప్రమీల, మహిళా సమాఖ్య టౌన్ కార్యదర్శి ఎల్లావుల ఉమ, లలిత, రజిత రేష్మ, భూమిక, శ్రీలత, గీత, రమ మోనిక, పద్మజ తదితరులు పాల్గొన్నారు

# ఎరువులు ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే అమ్మాలి

. జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి

హుజూర్ నగర్ టౌన్, జనవరి 4, ప్రభాతవార్త



:ఎరువులను వ్యవసాయ దుకాణదారులు ప్రభుత్వం నిర్దేశించిన ఎమ్మార్పీ ధరలకే అమ్మాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి అన్నారు. శనివారం హుజూర్ నగర్ పట్టణంలోని ఎరువుల దుకాణాలను ఆయన వ్యవసాయ అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత రబీ సీజన్ లో రైతులకు సరిపడా యూరియా, ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎరువుల దుకాణాల యజమానులు యూరియా ఇతర ఎరువులు అక్రమంగా నిల్వ చేసిన, ఎమ్ఆర్పీ కంటే అదిక ధరలకు అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన ఈ సందర్భంగా వారిని హెచ్చరించారు. అనంతరం ఎరువుల షాప్ డీలర్లతో మండల వ్యవసాయ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి నా సమావేశంలో మాట్లాడుతూ.. సన్న, దొడ్డు యూరియా ఏదైనా వాటిలో 46 నత్రజని ఉంటుందని, రైతులు సొసైటీలలో గాని, ప్రైవేట్ ఎరువుల షాప్ లలో దొరికే యూరియా కొనుగోలు చేసి సాగు పంటలకు వినియోగించ వచ్చాన్నారు. నకిలీ ఎరువులు అమ్మిన, ఎరువులను అధిక ధరలకు అమ్మిన అలాంటి వారిపై కట్నమైన చర్యలు ఉంటాయని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎడిఎ రవి, ఎఓ స్వర్ణ, ఏఈఓ లు, రైతులు, డీలర్లు పాల్గొన్నారు.

# ఆసరాపెన్షన్ లో 16 రూపాయలు ఇవ్వటంలేదని ఫిర్యాదు

హుజూర్ నగర్ రూరల్, జనవరి 04 , ప్రభాతవార్త:

హుజూర్ నగర్ మండలంలోని అమరవరం పోస్టాఫీసు లో ఆసరా, సామాజిక భద్రత పథకంలో ఇచ్చేపెన్షన్ లో16 రూపాయలు స్వాహా చేస్తున్నారని పెన్షన్ దారులు ఉస్తేల గురువారెడ్డి, షైక్ మస్తాన్ లు తెలిపారు. ఈ మేరకు హుజూర్ నగర్ హెడ్ పోస్టాఫీసు లో శనివారం ఫిర్యాదు చేశారు. బాదితులు తెలిపిన వివరాల మేరకు గ్రామంలోని పోస్టాఫీసు ద్వారా గ్రామస్తులకు పింఛన్‌లు పంపిణీ చేస్తుంటారు . వీరికి పెన్షన్ లు ఇచ్చే పోస్టాఫీస్ సిబ్బంది సమయపాలన పాటించడంలేదని రూ16 రూపాయలు కోత పెడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇస్తున్న పింఛన్ నుంచి కోతలు విధించడం ఏమిటని ప్రశ్నిస్తే సంబంధం లేని సమాదానాలు చెపుతున్నాడని మండిపడ్డారు. గ్రామంలో 800 మంది పెన్షన్ లబ్దిదారులు ఉండగా 8 నెలలుగా స్వాహా చేస్తున్నారని బాదితులు ఆరోపిస్తున్నారు . చిల్లర 16 రూపాయలతో ప్రతీ నెల13 వేల రూపాయలు అక్రవ ంగా జేబులో వేసుక ంటు న్నారని చెప్పారు . ఇదే విష యమై గతంలో ఫిర్యాదు చేసిన ఎటువంటి చర్యలు తీసుకోక పోవడంతో అవినీతికి పాల్పడుతున్న వారికి శాఖ లోని అదికారులు సహకరిస్తున్నారనే గ్రామస్తులు ఆరోపిస్తున్నారు . కట్ చేసిన డబ్బులు వాపస్ ఇవ్వకపోతే పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేస్తామని గ్రామస్తులు తెలిపారు. తక్షణమే జిల్లా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఆసరా పెన్షన్‌దారులు కోరుతున్నారు. ఈ విషయంపై పోస్టాఫీసు అధికారులను వివరణ కోరగా పిర్యాదును చర్యల కోసం ఉన్నతాదికారులకు పంపి శాఖపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# హుజూర్ నగర్ వార్త

# విద్యారంగం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

- ఎంఈవో కాకుమాను వెంకటరెడ్డి

మేళ్లచెరువు జనవరి 4 ప్రభాతవార్త



స్థానిక మండల విద్యాకార్యాలయంలో శనివారం జరిగిన ఎస్‌టియు టిఎస్ ఉపాధ్యాయ సంఘ-2025 క్యాలెండర్లు, డైరీలను మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంఈవో మాట్లాడుతూ విద్యారంగం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నదని, ఉపాధ్యా యుల ప్రమోషన్లు, నూతన నియామకాలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలలకు మౌలిక వసతుల కల్పనతోపాటు అనేక విధాలుగా పాఠశాలలను, విద్యా రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని అన్నారు. ఉపాధ్యాయులంతా శ్రద్ధగా పని చేసి విద్యార్థులను విజ్ఞానవంతులుగా తీర్చి దిద్దాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో రూప్లానాయక్, ఒరుగంటి నాగేశ్వరరావు, సాయిల నాగార్జునరావు, కోటా వెంకటసత్యప్రసాద్, యాదగిరి, శ్రీనివాస్, జానకి, ఒరుగం టి పూరి ్ణమ, వాసవి, శ్రీమన్నారాయణ, పొనగండ్ల నారపురెడ్డితోపాటు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగవంతం చేయాలి

- డిసివో శ్రీనివాస్

మేళ్లచెరువు జనవరి 4 ప్రభాతవార్త



మండలంలోని రామాపురం గ్రామంలో శనివారం ఇందిరమ్మ ఇండ్ల సర్వే కార్యక్రమాలను జిల్లా కోఆ పరేటివ్ బ్యాంకుల అధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్‌పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల సర్వే కార్య క్రమాలను వేగవంతం చేయాలని, సాధ్యమైనంత త్వరలో సర్వే పూర్తి చేయా లని కోరారు. ఈ కార్య క్రమంలో స్థానిక కార్యదర్శి దొంతగాని శ్యావ ఎకుమా ర్, గ్రామపంచాయితీ సిబ్బంది, ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుదారుల కుటుంబ సభ్యులు పా ల్గొన్నారు.

# కార్మికుల బీమా కార్డుల పంపిణీ

నేరేడుచర్ల జనవరి 4 ప్రభాతవార్త

నేరేడుచర్లలో శనివారం నిర్వహించి నరాజీవ్ గాంధీ బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి. మున్సి పల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ లు కార్మికులకు బీమా కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు అండగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశానికి పెయింటింగ్ యూనియన్ అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ అధ్యక్షత వహించగా ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షుడు నన్నెపంగశీను, యూనియన్ ప్రధాన కార్యదర్శి సందీప్, కోశాధికారి ఇంజమూరిమల్లయ్య, కార్యవర్గ సభ్యులు పున్నయ్య బండ నాగేష్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు



# కండ్లకు గంతలతో సివిల్ సప్లై గోదాం ముందు హమాలీల దీక్షలు



*చౌటుప్పల్, జనవరి 4 (ప్రభాతవార్త)*

తెలంగాణ సివిల్ సప్లై శాఖలో హమాలీ కార్మికులకు గత ఏడాది ఒప్పందం ప్రకారంగా పెంచిన ధరలకు సంబంధించిన జిఓను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటియుసి ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన దీక్షలు 4వ రోజుకు చేరగా, వినూత్న రీతిలో హమాలీలు కండ్లకు గంతలను కట్టుకుని తమ శాంతియుత నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా శాంతియుతంగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదన్నారు. ఒప్పందం ప్రకారం 2024 ఆగస్టు నెలలో సివిల్ సప్లై హమాలీలు రాష్ట్ర కమిషనర్‌తో కుదుర్చుకున్న రేట్ల ఒప్పంద జిఓను విడుదల చేయడంలో జాప్యం చేస్తున్నారని, తక్షణం జిఓను విడుదల చేయాలని, అదే విధంగా క్వింటాకు రూ.26 నుంచి రూ.29 పెరిగిన ధరలను 2024 నుంచి అమలు చేస్తూ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో నిరవధిక దీక్షలను చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శంకర్, ఏఐటియుసి మండల అధ్యక్షులు టంగుటూరి రాములు, ఎండి.రేహనమాన్, సివిల్ సప్లై హమాలీ కార్మికులు పాపగల్ల శంకరయ్య, బోదుల యాదయ్య, కొక్కు సైదులు, ఆరుట్ల నరేష్, ఇరిగి సంజీవ, కొరగోని ఈశ్వర్, బోదుల లింగస్వామి, కెమల్లయ్య, కొరగోని శ్రీకాంత్, పాపగల్ల లింగస్వామి, కె.నర్సింహ, కాసోజు వెంకటయ్య, స్వామి, ఎ.బాబు, శంకరయ్య తదితరులున్నారు.

# మలిదశ తెలంగాణ ఉద్యమ కారులకు ప్రభుత్వ హామీని అమలు చేయాలి



*చౌటుప్పల్, జనవరి 4 (ప్రభాతవార్త)*

కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు మలిదశ తెలంగాణ ఉద్యమాల్లో విద్యార్థి నాయకులపై నమోదు అయిన కేసులను వెంటనే ఎత్తివేయాలని కోరుతూ ఆర్డీఓ శేఖర్‌రెడ్డికి మలిదశ తెలంగాణ ఉద్యమ కారులు విన్నవించారు. ఈ మేరకు శనివారం ఆర్డీఓను కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మలిదశ తెలంగాణ ఉద్యమాల్లో 2009 నుంచి 2014 వరకు క్రియాశీలకంగా పనిచేసి దీక్షలు, నిరహార దీక్షలు ఆమరణ నిరహార దీక్షలు, ధర్నాలు, సడక్‌బంద్ తదితర వంటా వార్పులను చేపట్టి ఉద్యమాన్ని మరింత ఉగ్రరూతలూగించిన విద్యార్థి జెఎసి నాయకులుగా ఉమ్మడి జిల్లాలోనే క్రియాశీలకంగా పనిచేశామన్నారు. తమపై కేసులతో పాటు రౌడీ షీట్లు నమోదు చేశారన్నారు. కేసుల ఫలితంగా ఆర్థికంగా, ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. ఉద్యమ కారులకు 250 గజాల స్థలం, ఇంటి నిర్మాణం కోసం రూ.10 లక్షలు అందించేలా చూడాలని, అర్హత ఉన్న ఉద్యమ కారులకు ఉద్యోగాల్లో 5 శాతం రిజర్వేషన్లు కేటాయించాలన్నారు. ఉద్యమ కారులకు గుర్తింపు కార్డులను ఇచ్చి అన్ని రకాల సంక్షేమ పథకాల్లో రాయితీ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పు కృష్ణ, కట్టెల లింగస్వామి, గుంటోజు ఆంజనేయచారి, బోయ లింగస్వామి, బోరెం ప్రకాష్‌రెడ్డి, బర్రె సుధాకర్, ఎస్‌కె.మున్నా, గుండెల లింగస్వామి, ఎండి.ఇబ్రహీం తదితరులున్నారు.

# భూ సమస్యల అర్జిలను వెంటనే పరిష్కరించాలి

**కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట) ప్రభుత్వ భూములను సంరక్షించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లాలోని ఆర్డీవో లతో, తహసీల్దార్ లతో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్ లో ప్రభుత్వ అవసరాల కొరకు ప్రభుత్వ భూములతో అవసరాలు ఉంటాయి కాబట్టి ప్రభుత్వ భూమి ఒక్క ఇంచు కూడా కబ్జా కాకుండా చూడాలని ఇరిగేషన్, జాతీయ రహదారుల కోసం సేకరించిన భూసేకరణ వివరాలను ఆన్ లైన్ లో అప్డేట్ చేయాలని ఆదేశించారు.భూ సమస్యల కోసం ప్రజావాణిలో పెట్టిన దరఖాస్తు లను,రెవిన్యూ కార్యాలయాలకి వచ్చే వారి సమస్య లను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు.రెవిన్యూ రికార్డులు జాగ్రత్తగా నిర్వహించాలని మండలాలలో ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. నూతనంగా జిల్లాలో రెవిన్యూ శాఖలో 47మందికి గ్రూప్ 4 ఉద్యోగాలు ఇవ్వటం జరిగిందని వారికి తహసీల్దార్ లు రెవిన్యూ శాఖ పై అలాగే సమస్యలతో వచ్చే ప్రజలతో ఎలా ప్రవర్తించాలి లాంటి ప్రాథమిక అవగాహన కల్పించాలని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లులు పంపిణి కానీ వాటిని పరిశీలించి లబ్ధిదారులను గుర్తించి పంపిణికి సిద్ధం చేయాలని సూచించారు.డబుల్ బెడ్ రూమ్ లూ పొందిన లబ్ధిదారులు మాత్రమే నివసించాలని వాటిని రెంట్ కి ఇవ్వరాదని అన్నారు. ఇండ్లు లేని వారికే ఇందిరమ్మ ఇండ్లలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.కల్యాణలక్ష్మి, షాదీముబారక్ దరఖాస్తులు అధికారులు క్షేత్ర స్థాయి లో పరిశీలించాలని ఏమైనా అవకతవకలు జరిగితే చర్యలు తీసుకోవటం జరుగుతుందని అన్నారు.మీ సేవ కేంద్రాలలో ఎక్కువ ధరలు తీసుకోకుండా తహసీల్దార్ లు పర్యవేక్షణ చేయాలని సూచించారు. గ్రామాలలో నిర్మించే సి సి రోడ్ల కొరకు తమ తమ పరిధిలో గల ఇసుకను కేటాయించాలని అధికారులకు సూచించారు.సోమవారం ఓటర్ జాబితా చివరి పబ్లికేషన్ చేయాలని అధికారులకి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో లు సూర్యనారాయణ, వేణు మాధవ్, శ్రీనివాసులు, ఎ డి ఎస్ యల్ ఆర్ శ్రీనివాసరెడ్డి, పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, సుపరిటెండెంట్లు సాయి గౌడ్,పద్మారావు,శ్రీలత,శ్రీనివాస రాజు తహసీల్దార్ లు,డి టి లు,రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేత ఉప్పల లింగస్వామి

*సంస్థాన్‌నారాయణపురం, జనవరి 4 (ప్రభాతవార్త)*

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల లింగస్వామి శనివారం జ్ఞాపికను అందజేసి నూతన స.ర శుభాకాంక్షలను తెలిపారు. నారాయణపురంకు చెందిన ఆర్టిస్టు శ్రీనివాస్ పెన్సిల్ తో వేసిన రాజగోపాల్‌రెడ్డి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కరంటోతు శ్రీనివాస్ నాయక్, మందుగుల బాలకృష్ణ, ఏపూరి సతీష్, వాంకుడోతు బుజ్జి, కొన్‌రెడ్డి నర్సింహ, చిలువేరు అంజయ్య, జక్కలి విక్రం తదితరులున్నారు.



## సావిత్రిభాయి పూలే అవార్డులు పొందిన హుజూర్‌నగర్ వాసులు

**- అవార్డులు పొందిన డాక్టర్ గంపల శిరీష, డాక్టర్ నాగేంద్రరావు, సాయిలక్ష్మి**

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 4 (ప్రభాతవార్త)*

హైద్రాబాద్ రవీంద్రభారతిలో శుక్రవారం జరిగిన సావి త్రిభాయి పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్తమ సావిత్రిభాయి పూలే అవార్డులను హుజూర్‌నగర్‌కు చెందిన డాక్టర్ గంపల శిరీష, ఇఎస్ఐ ఆస్పత్రి డాక్టర్ నాగేంద్రరావు, ఈ పంచాయితీ కంప్యూటర్ ఆపరేటర్ సాయిలక్ష్మి లు పొందారు. ఈ సందర్భంగా ఫౌం డేషన్ చైర్మన్ మీనం గోపి, చైర్మన్ పరమేశ్వరి, విన్నపం ఒక పోరాటం అధ్యక్షురాలు చీకూరి లీలావతి లు మాట్లాడుతూ సావిత్రిభాయి పూలేకు భారతరత్న ఇవ్వాల ని కోరారు. బడుగు, బలహీన వర్గాల, నిరుపేద బాలికల విద్యకోసం ఆమె చేసిన కృషి కొనియాడారు. ఈ కార్య క్రమంలోకల్పనాదత్త,నిఖిత తదితరులుపాల్గొన్నారు.





## బిసి కార్పోరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్, ఎంపీ మందాడిని కలిసిన పెద్దగోని మౌనిక రమేష్‌గౌడ్

*చౌటుప్పల్, జనవరి 4 (ప్రభాతవార్త)*



బిసి కార్పోరేషన్ రాష్ట్ర చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్, రాజ్యసభ సభ్యులు మందాడి అనిల్‌కుమార్ యాదవ్‌లను రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్‌గౌడ్ శనివారం వేర్వేరుగా మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన సం.ర శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మౌనిక ఘన విజయం సాధించడం పట్ల అభినందనలు తెలిపి సత్కరించారు.

## ప్రతిభా విద్యార్థులకు ప్రశంసా పత్రాల అందజేత

*చౌటుప్పల్, జనవరి 4 (ప్రభాతవార్త)*



కతెలంగాణ రాష్ట్ర సోషల ఫోరం, గాంధీ గ్లోబల్ ట్రస్ట్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ నిర్వహించిన జిల్లా స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభా పఠన పరీక్ష పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన పోటీ పరీక్షల్లో ట్రినిటీ విద్యా సంస్థలకు చెందిన ఎ.మనోజ్ ప్రథమ స్థానంలో, జి.వివేకాదిత్య, ఆర్.ఆదిత్యలు ద్వితీయ స్థానంలో, కె.అక్షర, వై.భవ్యశ్రీ, ఎన.లాస్య, కె.ప్రణీత్, ఎన్.పూర్ణచంద్రాలు తృతీయ స్థానాల్లో ప్రతిభను చాటుకున్నారు. వారికి శనివారం జ్ఞాపికలు, ప్రసంసా పత్రాలను గాంధీ గ్లోబల్ ట్రస్టు, గ్లోబల్ ఫ్యామిలీ తెలంగాణ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదుగా అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ విద్యా సంస్థల డైరెక్టర్, ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల, చైర్మన్ కెవిబి.కృష్ణారావు తదితరులున్నారు.

## క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి

*చౌటుప్పల్, జనవరి 4 (ప్రభాతవార్త)*



చౌటుప్పల్‌లోని 18వ వార్డు కౌన్సిలర్ కాంశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా రూపొందించిన నూతన సం.ర క్యాలెండర్‌ను శనివారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ నూతన సం.రంలో మున్సిపాలిటీని మరింత అభివృద్ది చేసేందుకు పాటుపడదాన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి ఆలయ చైర్మన్ కాంశెట్టి భాస్కర్‌గుప్తా, కాలనీ వాసులు కాసోజు లింగాచారి, గుర్రం వెంకటేశం, కాసోజు గోవర్ధనాచారి, సుక్క సుదర్శన్, ఒర్సు రాజు తదితరులున్నారు.

## ప్రమాదాలకు నిలయంగా మారుతున్న డ్రైనేజి కాలువను సరి చేయాలి

*చౌటుప్పల్, జనవరి 4 (ప్రభాతవార్త)*



చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో పై ఓవర్ బ్రిడ్జీ నిర్మాణంలో భాగంగా సర్వీసు రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న డ్రైనేజి కాలువ నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు లోపించి ప్రమాదకరంగా మారాయని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బుర్రు కృష్ణారెడ్డి, ఎండి.పాషా, గోశిక కరుణాకర్‌లు ఆరోపించారు. నాణ్యతా ప్రమాణాలు లోపించి పోవడంతో ఇటీవల కూలిపోయిన డ్రైనేజి కాలువ శనివారం వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బత్తుల దాసు, బత్తుల లక్ష్మయ్య, గంగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జటంగి కృష్ణ, బావాండ్లపల్లి స్వామి, సోమరాజు, బత్తుల రమేష్ తదితరులున్నారు.

# దేశ అభివృద్ధిలో మహిళలను భాగస్వాములు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యయం:

## షెడ్యూల్డ్ తెగల జాతీయ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్

*బీబీనగర్ జనవరి 4, ప్రభాతవార్త:*

మహిళలను దేశాభివృద్ధిలో భాగస్వాములు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యయమని షెడ్యూల్డ్ తెగల జాతీయ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ తెలిపారు. మండల కేంద్రంలో ఎస్ బి ఐ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాలకు మెగా రుణమేళ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జాటోతు హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులు బ్యాంకు రుణాలు ఎక్కువ పొందాలన్నా రుణాలు సకాలంలో చెల్లించాలని అన్నారు. మోదీ ప్రభుత్వం మహిళా సంక్షేమ కోసం అనేక పథకాలు తీసుకువచ్చిందని చెప్పారు. మోదీ ప్రభుత్వం వచ్చాక జీరో ఖాతాలు తెరిచినట్లు తెలిపారు. బ్యాంకింగ్ వ్యవస్థ పట్ల అవగాహన పెరిగిందని, ప్రజల కోసమే పని చేసేందుకే బ్యాంకింగ్ వ్యవస్థ వచ్చిందని అన్నారు. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న బ్యాంకులు మాత్రమే దేశ సంపదను సేవలను అందించగలతాయని అన్నారు. మహిళలు తీసుకున్న రుణాలు చెల్లించే తత్వం ఉన్నట్లు తెలిపారు. మహిళా సంఘాల సభ్యులకు ఖర్చులు పెరగడంతో ఇచ్చే రెండు లక్షల రుణాలు సరిపోవటం లేదని, బ్యాంకులు ఇచ్చే రుణాలను పెంచాలని బ్యాంక్ సిబ్బందికి సూచించారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా కమిషన్ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. మహిళా సంఘాలు తీసుకుని బ్యాంకు రుణాలకు కేంద్ర ప్రభుత్వం సెక్యూరిటీ ఇస్తుందని తెలిపారు. మహిళా సంఘాలు తప్పనిసరిగా బ్యాంకులో ఇన్సూరెన్స్ పాలసీలు చేయాలని తెలిపారు. స్థానిక సంస్థ జిల్లా అదనపు కలెక్టర్ కే గంగాధర్ మాట్లాడుతూ బ్యాంకులను కాపాడుకునేది మహిళలే అని అన్నారు. మహిళా సంఘాల సభ్యులు బ్యాంకులో తీసుకున్న రుణాలను సద్వినియోగం ఎలా చేయాలో తెలిసిన క్రమశిక్షణ కేవలం మహిళల్లో మాత్రమే ఉంటుందని అన్నారు. మహిళా సంఘాల పట్ల బ్యాంకులకు అపార నమ్మకం కలిగిందని తెలిపారు. తీసుకున్న ప్రతి రుణాన్ని మహిళా సంఘాల సభ్యులు సకాలంలో చెల్లిస్తున్నారని, మహిళా సంఘాలను బ్యాంకులు మరింత ప్రోత్సహించాలని అన్నారు. డి ఆర్ డి ఓ నాగిరెడ్డి మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులు సకాలంలో రుణాలు చెల్లించడంతో సంఘాలకు బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి ముందుకు వస్తున్నాయని తెలిపారు. అనంతరం బీబీనగర్ రామన్నపేట భువనగిరి పరిధిలోని మహిళా సంఘాలకు 10 కోట్ల రుణాలను పంపిణీ చేశారు. ఇటీవల ప్రమాదంలో చనిపోయిన మహిళా సంఘం సభ్యురాలు కుమారుడు తెల్కాంపల్లి పార్థు కు 20 లక్షల ఇన్సూరెన్స్ పాలసీ డబ్బుల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ బి ఐ జనరల్ మేనేజర్ రవికుమార్ వర్మ, ఎస్బిఐ డీజీఎం సిడిఓ జితేంద్ర శర్మ, వివేక్ చంద్ర జై స్వాల్, ఎంపీడీవో వై. శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ శ్రీధర్, రీజినల్ మేనేజర్ సంజీవ్ కుమార్,ఏజీఎం హెచ్ఆర్ రాజ్ కిరణ్, చీఫ్ మేనేజర్ లక్ష్మణ్, ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సూర్యం, జనరల్ సెక్రెటరీ భార్గవ్ కుమార్, బీబీనగర్ బ్రాంచ్ మేనేజర్ భానోత్ కిరణ్ కుమార్, మండల సమైక్య అధ్యక్షురాలు కవిత, ఎల్ డి ఎం శివరామకృష్ణ, డిపిఎం శ్రీనివాస్, డి ఎ పి యం మల్లేష్, ఏబీఎంలో శ్రీనివాసులు, రాంప్రసాద్ అంజయ్య బ్యాంకు సిబ్బంది, మహిళ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# దేవాలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి..

## కష్టపడ్డ వారికి కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు..

## కాంగ్రెస్ నేత ప్రణవ్.

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: ;*

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్తకు, శ్రేణులకు గుర్తింపు ఎల్లప్పుడు ఉంటుందని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ అన్నారు. శనివారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌లోని ఆంజనేయస్వామి దేవాల ప్రమాణస్వీకారాన్ని ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, ఆంజనేయస్వామి తనకు ఎంతో ఇష్టమైన దైవమని, నూతన సంవత్సరంలో తొలి వేడుకగా, దేవాలయ పాలకవర్గ ప్రమాణస్వీకారం నిర్వహించడం తనకు ఎంతో సంతోషాన్ని కల్గిస్తుందన్నారు. నియోజకవర్గంలో ప్రధాన ఆలయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లామని, వేములవాడ ఆలయంలాగానే ఇల్లందకుంట ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. త్వరలోనే నియోజకవర్గంలోని ఆలయాలకు కమిటీ నియామకం జరుగుతుందన్నారు. కొన్నేళ్లుగా పాలకవర్గం లేక ఇబ్బంది పడ్డ హనుమాన్ దేవాలయ పాలకవర్గం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొలువుతీరిందన్నారు. ఈ దేవాలయానికి సంబంధించి కొన్ని సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చారని, వాటిని పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. అనంతరం నూతన పాలకవర్గంను ఆలయ ఈవో సుధాకర్ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఛైర్మన్‌గా కొలిపాక శంకర్, డైరెక్టర్లుగా పున్నం చందర్, ప్రతాప నాగరాజు, బుసారపు శంకర్, మాచర్ల నరేష్, ఎర్ర మధులత, గాలిబ్ రాజేందర్‌లు ప్రమాణ స్వీకారం చేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పన్ గందె రాధిక, రాష్ట్ర టిపిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి, ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, నేరేళ్ల మహేందర్ గౌడ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.



# 5వ తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

*అడ్డగూడూరు, జనవరి 4 ప్రభాతవార్త:*

గురుకుల పాఠశాలలో 2025 26 విద్యా సంవత్సరం 5వ తరగతి ప్రవేశాలకు ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని అడ్డగూడూరు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ విజిన శనివారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు ఫిబ్రవరి 01 తేదిలోపు ఆన్లైన్లో రూ.100 ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఫిబ్రవరి 23న ప్రవేశ అర్హత పరీక్ష ఉంటుందన్నారు.

# విశిష్ట సేవలు అందించిన అంజయ్యకు ఘన సన్మానం.

*మోత్కూర్ జనవరి 4 ప్రభాతవార్త*

మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని బుజ్జిలాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా డైరెక్టర్ చేతరాసి అంజయ్య జాతీయ విశిష్ట సేవా రత్నం విద్యా నేస్తం అవార్డు అందుకున్న సందర్భంగా శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా సన్మానించారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చేతరాసి అంజయ్య అందిస్తున్న సేవలను రెడ్ క్రాస్ సంస్థ జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మి నరసింహ రెడ్డి కొనియాడారు సో రోజు భాస్కరాచారి యాదలక్ష్మి మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు సేవలు అందిస్తూనే సేవా దృక్పథంతో సేవా దృక్పథంతో రెడ్ క్రాస్ సంస్థలోనూ మరియు పాఠశాల విద్యార్థులకు సామాజిక సేవా దృక్పథంతో పనిచేస్తున్న అంజయ్యను కొనియాడారు నేటి సమాజంలో చేతరాచి అంజయ్య చేస్తున్న సేవలు మరువలేనివని మరపురానివని తోటి మానవునిగా ఆయనను పలువురు అభినందించారు



# టీఎస్ యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ :

*ఆత్మకూరు (ఎం) జనవరి 3 ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాఠశాలలు బలోపేతానికి ఉపాధ్యాయ సంఘాలు కృషి చేయాలని మండల విద్యాధికారి కె.మహాదేవరెడ్డి అన్నారు. శనివారం



తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ డైరీ , నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో టి స్ యూటిప్ ముందు ఉందని కూరెళ్ల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మిర్యాల దామోదర్ అన్నారు. కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు అరూరు.ఎల్లయ్య , దొడ్డి.రవి, జిల్లా కార్యదర్శి కొనతం శ్రీనివాస్,మండల ఉపాధ్యక్షులు వెలిమినేటి సోమయ్య,కోశాధికారి గద్దమీది శ్రీను,సీనియర్ నాయకులు కట్టా రమేష్ ,దడిపెల్లి వెంకన్న,సంధ్యా రాణి, అశ్విని, శిరీష ,రాందయాకర్ రెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ టాలెంట్ టెస్ట్ లో జిల్లా ద్వితీయ బహుమతి :

*ఆత్మకూరు (ఎం ) జనవరి 3 ప్రభాతవార్త:*

మండలంలోని తుక్కాపురం గ్రామానికి చెందిన గద్దం సునీత నాగరాజుల కుమారుడు గద్దం సోను కూరెళ్ల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థినిగా చదువుకుంటున్నాడు. ఇటీవల జిల్లా స్థాయిలో సోషల్ ఫోరం నిర్వహించిన సోషల్ టాలెంట్ టెస్ట్ లో విద్యార్థి గద్దం సోను ప్రతిభ కనబరిచినందుకు గాను డీఈఓ గీత చేతుల మీదుగా ద్వితీయ బహుమతిని శనివారం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. దామోదర్ ,సైన్సు ఉపాధ్యాయులు సైదాచారి, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# 48 గంటల పాటు మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ దీక్షలు..

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఉద్యోగుల వేతనంపై న్యాయం చేయాలని శనివారం రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ పిలుపుమేరకు 48గంటల పాటు టెంట్లు వేసుకుని దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు అజ్జు మాట్లాడుతూ చాలా కాలంగా వృత్తి నిబద్ధతతో విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ న్యాయమైన డిమాండ్లు కనీస వేతనం 26,000 ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ దీక్ష చేపట్టినట్లు తెలిపారు. తమ న్యాయమైన డిమాండ్లలో ఎన్ఎంఆర్ ఫిక్స్‌డ్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, కార్మికులకు ఇన్సూరెన్సులు ప్రభుత్వమే చేయాలన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చే వరకు దీక్ష విరమించబోమని తెలిపారు. ఈ నెల 6వ తేదిన రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్లను ముట్టడి చేస్తామని హెచ్చరించారు. అప్పటికి మా డిమాండ్లు నెరవేర్చకపోతే ఈ నెల 27వ తేది నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు. మున్సిపల్ కార్మికుల ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు సరోజన, కోశాధికారి రాజేశ్వరి, సభ్యులు సులోచన, అన్నపూర్ణ, అయిలయ్య, శ్రీనివాస్‌లతో పాటు పలువురు ఈ దీక్షల్లో పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలి

### జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొన్నం ప్రభాకర్

*భువనగిరి,జనవరి 4 ప్రభాతవార్త:*

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత మాసోత్స వాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్స వాల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్స వాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని నేడు రొడ్డు భద్రతా మాసోత్స వం చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల న్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల పై వేడుకలను ప్రతి గ్రామంలో నిర్వహించాలని, పిల్లల్లో రొడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల న్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత విద్యార్థులచే ప్రతి జిల్లా , మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు. ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రొడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు. రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, రొడ్డు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని అన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించని వారి లైసెన్స్ రద్దు చేసి భవిష్యత్తులో జారీ చేసేందుకు వీలు లేకుండా సాఫ్ట్వేర్ రూపొందించేందుకు ప్రయత్నిస్తున్నామని, ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం ఉండాలని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వినియోగించేలా ప్రోత్స హిస్తూ కొంతమందికి హెల్మెట్ పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. మహిళల ప్రయాణికుల సంఖ్య పెరిగిన మార్గాలలో బస్సు లు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. రవాణా శాఖ అధికారులు రో డ్డు భద్రతా కార్యక్రమాలను ముందుండి నిర్వహి ంచాలని, పాఠశాలలో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహిం చాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని, వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు అందించే ఆహార నాణ్యతను కలెక్టర్లు , ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని, ఆహార సరఫరా చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని , నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ ఉండవద్దని అన్నారు. రోడ్డు భవనాల శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్ మాట్లాడుతూ జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరిగే రొడ్డు ప్రమాదాలలో 75 శాతం డ్రైవర్ తప్పుల వల్ల జరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలోని వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలు, పాటించాల్సి న నియమ నిబంధనల పై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి పాఠశాల పరిసరాలలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు చిన్నతనం నుంచి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన ఉండాలని అన్నారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రోడ్లు, జాతీయ రహదారుల్లో అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా జిల్లా రవాణా శాఖ అధికారి పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ హనుమంత రావు మాట్లాడుతూ రోడ్డుప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. సంబంధిత అధికారులు అందరూ ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకొని, సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. జిల్లా లో రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత మాసోత్స వాలను విజయవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను కోరారు. జిల్లాలో ప్రతిరోజు రాష్ట్ర భద్రతా మాస ఉత్స వాల మీద ప్రోగ్రామ్స్ నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.. విద్యార్థులతో స్లొగన్స్, కాంపిటేటివ్ ఎగ్జామ్స్ నిర్వహించాలన్నారు. కుటుంబంలో ఎవరైనా రోడ్డు ప్రమాదంలో మరణిస్తే కుటుంబం మీద ఎలాంటి ప్రభావం చూపుతుందో అర్థమయ్యేలా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. హెల్మెట్ ధరించి ర్యాలీలు కూడా నిర్వహించాలన్నారు. రాష్ట్ర భద్రత మాసోత్స వాల పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సమావేశంలో జిల్లా ట్రాఫిక్ డి సీపీ మల్లారెడ్డి, జడ్పీ సీఈఓ శోభా రాణి, ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ సాయి కృష్ణా, జిల్లా రోడ్లు భవనాల శాఖ అధికారి బాల ప్రసాద్, జిల్లా విద్యా అధికారి సత్యనారాయణ, రవాణా శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.






# అభివృద్ధి పనుల్లో ప్రజలు భాగస్వాములు కావాలి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*భువనగిరి,జనవరి 4 ప్రభాతవార్త :*

పరిశుభ్రత, పారిశుధ్యం కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం పారిశుద్ధం పనుల పై కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. జిల్లా లోని ప్రతి గ్రామములో పారిశుద్ధం పనులు ఎ ్ర ా రి ్త స ా ్ధ ం ఖ ల ో నిర్వహించాలన్నారు. రోడ్లకు ఇరువైపుల గల పిచ్చిమొక్కలు లేకుండా చూడాలన్నారు.. ప్రతి ఇంటి నుండి తడి చెత్త , పొడి చెత్త సేకరి ంచి, వచ్చిన చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించలన్నారు . డంపింగ్ యార్డ్ లో చెత్త తయారిపై దృష్టి సాధించాలని తెలిపారు. డంపింగ్ యార్డ్ ల ద్వారా చెత్త రీసైక్లింగ్, డిస్పోస్ చేయడంపై పలు సూచన చేశారు. డంపింగ్ యార్డ్ ల ద్వారా సాధ్యమైనంత ఎక్కువ వర్మి కంపోస్ట్ ను తయారీకి కృషి చేయాలన్నారు. 100 శాతం సెగ్రిగేషన్ షెడ్ లను ఉపయోగలోకి తీసుకుని రావాలని తెలిపారు. సెగ్రిగేషన్ షెడ్ ల ముందు కానీ, వేరే కాళీ ప్రదేశాలలో కానీ చెత్త వేసి తగలపెట్టరాదన్నా రు . డంపింగ్ యార్డ్ ల వల్ల త్రాగునీరు కలుషితం కాకుండా చూసుకోవాలన్నారు. పరిశుభ్రమైన త్రాగునీరు సరఫరా కోసం ట్యాంకులో క్లోరినేషన్ చేపట్టాలన్నారు. గ్రామాల్లో గల పల్లె ప్రకృతి వనము, బృహత్ పల్లె ప్రకృతి వనము , అవెన్యూ ప్లాంటేషన్ , కమ్యూనిటి ప్లాంటేషన్ , నర్స రీ, వైకుంఠ దామము వంటి ప్రదేశములలో చేయవలసిన పనులు పూర్తి స్థాయిలో నిర్వహించాలని గ్రామ పంచాయితీ సెక్రటరీ, మండల పంచాయతీ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులను ఆదేశించారు . పంచాయతీ కార్యదర్శులు ప్రతిరోజూ ఉదయం 9.00 గంటల వరకు రోజు వారి నివేదిక ల ను పూర్తి చేసి పంపాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా పంచాయతీ అధికారి సునంద పాల్గొన్నారు.



# డాక్టర్లు రారు...వైద్యం చేయరు....

### ....డాక్టర్లు లేక......రోగుల అవస్థలు....

### ...పేద ప్రజలకు ప్రైవేట్ ఆసుపత్రులే దిక్కు.....

### ...పట్టించుకోని జిల్లా అధికారులు

*మోతె,జనవరి4,ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్‌లేక రోగులు నానా అవస్థలు పడుతున్నారు. రోగులు పెద్ద సంఖ్యలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి వస్తే ఖాళీ కుర్చీలు కనబడటంతో తమ బాధలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక వెనుతిరిగి వెళుతున్నారు. ఒకవైపు ప్రభుత్వం పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నామని చెబుతున్నా, ఉన్నతాధికారుల పర్యవేక్షణలేక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పేద ప్రజలకు వైద్య సదుపాయం అందడంలేదు. ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి ఏ డాక్టర్ వచ్చినా ముచ్చటగా మూడు రోజులు పనిచేసి అనంతరం డిప్టేషన్ పేరుతో తమ పరపతితో అధికారులను మచ్చిక చేసుకొని ఇతర ప్రాంతాల్లో పని చేయడానికి వెళుతున్నారు. గతంలో ఇక్కడ పని చేసిన డాక్టర్ డిప్యూటేషన్‌పై వెళ్లారు. అనంతరం మరొక డాక్టర్ రాగా, అతడికి రెడ్యులర్ డాక్టర్‌గా ఉద్యోగం రావడంతో వేరే ప్రాంతానికి బదిలీ అయ్యారు. డాక్టర్ నాగరాజు స్థానంలో వచ్చిన మరొక డాక్టర్ దీర్ఘకాలిక సెలవులపై వెళ్లినట్లు సమాచారం. దీంతో ఈ సామాజిక ఆరోగ్య కేంద్రానికి నర్సు లే దిక్కయ్యారు. ఇవన్నీ తెలిసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవలసిన అధికారులే ఈ విదంగా వ్యవహరిస్తుండటంతో మండలంలోని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో సామాజిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ లేక ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించచక తప్పడంలేదని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. చిన్న జ్వరం వచ్చినా సూర్యాపేట జిల్లా కేంద్రానికి వెళ్లి ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మోతే సామాజిక ఆరోగ్య కేంద్రానికి రెగ్యులర్ డాక్టర్‌ను నియమించి పేద ప్రజలకు వైద్య సదుపాయం అందేవిదంగా కృషి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.



విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

సూర్యాపేట జిల్లా : సూర్యాపేట, సూర్యాపేట టౌన్, సూర్యాపేట రూరల్, అనంతగిరి, పెన్‌పహాడ్, అర్వపల్లి, ఆత్మకూర్(ఎస్)

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364

# ఎట్టకేలకు జాన్ పహాడ్ రోడ్డులో డివైడర్ల నిర్మాణం ప్రారంభం

*నేరేడుచర్ల జనవరి 4 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని జాన్ పహాడ్ రోడ్డులో శనివారం ఎట్టకేలకు డివైడర్ల నిర్మాణాన్ని ప్రారంభించారు. నేరేడుచర్ల మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక అభివృద్ధి నిధుల నుండి 15 కోట్ల రూపాయలు మంజూరు కాగా స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని జాన్ పహాడ్ రోడ్డు. రామాపురం రోడ్డు. మున్సిపాలిటీ రోడ్డు ల అభివృద్ధికి కేటాయించి రహదారులను విస్తరించి నిర్మించారు, ఈ రహదారుల విస్తరణ చేసి సుమారు సంవత్సరం దాటుతున్నప్పటికీ పూర్తిస్థాయిలో నిర్మాణాలు పూర్తి కాలేదు. జాన్ పహాడ్ రోడ్ లో డివైడర్లు నిర్మించాల్సి ఉండగా జాప్యం జరుగుతుండడంతో అసంపూర్తి నిర్మాణాలు ఉండడంతో ఈ రహదారి నుండి వివిధ వీధుల గుండా ప్రయాణించ లేని స్థితిలో రహదారులు ఉండడంతో వాహన చోదకులు పాదచారులుఅసౌకర్యానికి గురవుతున్నారు. అంతేకాకుండా డివైడర్ల నిర్మాణానికి రహదారి మధ్యలో గుంతలు తవ్వి వదిలేయడంతో ప్రయాణికుల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎట్టకేలకు జాన్ పహాడ్ రోడ్డులో నేడు డివైడర్ల నిర్మాణం చేపట్టడంతో రహదారి నిర్మాణం పూర్తిస్థాయిలో జరిగి ఇబ్బందులు తొలిగిపోతాయని స్థానికులు



ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారి విస్తరణ పనులలో 66 అడుగుల మేరకు విస్తరణ చేయాల్సి ఉండగా కొన్ని ప్రాంతాల్లో వత్తిడిలకు లోబడి పూర్తిస్థాయిలో విస్తరణ చేయకపోవడం దుకాణాల ముందు తోపుడుబండ్లు చిరు వ్యాపారులు వ్యాపారాలు కొనసాగిస్తుండడంతో డివైడర్ల నిర్మాణంతో రహదారి ఇరుకుగా తయారై ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది. స్థానిక పోలీస్. మున్సిపాలిటీ అధికారులు ట్రాఫిక్ సమస్య నివారించి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ఈనెల 9న జూనియర్ కళాశాల తల్లిదండ్రుల సమావేశం

*నేరేడుచర్ల, జనవరి 4 : ప్రభాతవార్త*

ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు మొట్టమొదటి సారిగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో తల్లిదండ్రుల సమావేశపద్ధతిని అమలు చేస్తున్నట్లు నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ వెంకటరమణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 9న స్థానిక జూనియర్ కళాశాల ఆవరణలో ఉదయం 10 గంటలకు నిర్వహించే సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు తప్పని సరిగా హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## వంటల పోటీల లో ద్వితీయ బహుమతి సాధించిన మంగమ్మకు సన్మానం

*నేరేడుచర్ల జనవరి 4 ప్రభాతవార్త*

జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలనందు మధ్యాహ్న భోజన నిర్వాహకురాళ్లకు నిర్వహించిన జిల్లాస్థాయి వంటల పోటీలనందు నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి పాల్గొని జిల్లా స్థాయి ద్వితీయ బహుమతి సాధించిన పాఠశాల మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు చందమల్ల మంగమ్మను శనివారం ఉపాధ్యాయని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి అభినందించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న మధ్యాహ్న భోజన పథకమును తమ సంఘ సభ్యురాళ్లతో కలిసి 15 సంవత్సరాలుగా నిర్వహిస్తూ విద్యార్థులకు



రుచికరమైన పౌష్టికాఆహారము వడ్డిస్తున్న చందమల్ల మంగమ్మ ఇటీవల జిల్లా విద్యాశాఖ నిర్వహించిన జిల్లా స్థాయి వంటల పోటీల్లో ద్వితీయ బహుమతి పొందడం అభినందనీయమన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏం సైదులు రషీద్ ఖాన్ జానకిరాముడు శౌరి వెంకటేశ్వరరావు అన్నపూర్ణ నరసింహారావు మాధవి నాగమణి, ఎన్ వి, భానుమతి వెంకటరెడ్డి బికోజి రామ్మూర్తి బాలు శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాసరావు లాల్ విజయలక్ష్మి సరస్వతి తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి సోషల్ స్టడీస్ టాలెంట్ టెస్ట్ కు ఎంపికైన ప్రణవి

*నేరేడుచర్ల జనవరి 4 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలం దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని దామరచర్ల ప్రణవిసూర్యాపేట జిల్లా స్థాయి సోషల్ స్టడీస్ టాలెంట్ టెస్ట్ లో ప్రథమ ర్యాంక్ సాధించి రాష్ట్రస్థాయి సోషల్ స్టడీస్ టాలెంట్ టెస్ట్ కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు. మండల విద్యాధికారి పుట్లూరిసత్యనారాయణ రెడ్డి తెలిపారు. జిల్లా మొదటి ర్యాంకు సాధించిన ప్రణవిని ప్రధాన ఉపాధ్యాయులు. సత్యనారాయణ రెడ్డి ఉపాధ్యాయులు జూకూరి శ్రీనివాస్ జి శ్రీదేవి వి శ్రీనివాస్ చల్ల ప్రభాకర్ రెడ్డి ఏ అశోక్ ఎన్ విజయకుమార్ సైదాబీ బి శ్రీనివాస్ నెల్సన్ రాములు ఇందిర లు అభినందించారు

## మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం

*రాజపేట, జనవరి 4 ప్రభాతవార్త*



భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని తెలంగాణ ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించగా సంతోషం వ్యక్తం చేస్తూ నెమిల ఆంగ్ల ఉపాధ్యాయుడు ఎం. శ్రీనివాసరెడ్డి రాజపేట మండలానికి చెందిన వివిధ పాఠశాలల మహిళా ఉపాధ్యాయులను శనివారం శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి చందా రమేష్ మాట్లాడుతూ బాలిక విద్య కోసం విశేష కృషి చేసిన సావిత్రిబాయి పూలే జయంతిని రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం హర్షనీయమన్నారు.లింగ కుల వివక్ష పై ఆమె చేసిన పోరాటాన్ని కొనియాడారు. ఈ సందర్భంగామహిళా ఉపాధ్యాయులను సన్మానించిన శ్రీనివాస్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమం లో కుర్రారం ప్రధానోపాధ్యాయులు కోటిరెడ్డి,సన్మాన గ్రహీతలు సట్టు జయంత, హేమలత, సుజాత, సుధారాణి, విజయలక్ష్మి, ప్రభ, రమాదేవి, పారిజాతలు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం అధ్యక్షుడు, పాలకవర్గాన్ని సన్మానించిన బుడిగే

*రాజాపేట, జనవరి 4 ప్రభాతవార్త*



రాజాపేట మండలం రఘునాథపురం గ్రామ శ్రీ మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షుడి గా నూతనంగా ఎన్నికైన బింగి బాలరాజు, ప్రధాన కార్యదర్శి గా కటకం నగేష్ ఉపాధ్యక్షులు అడెపు సత్యనారాయణ బింగి నగేష్ కార్యదర్శులు గా గంజిపాండు అడెపు భాస్కర్, కార్యవర్గ సభ్యులను కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగెపెంటయ్యగౌడ్ సన్మానించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో మాజిసర్పంచ్ గాడిపల్లి శ్రవణ్ కుమార్, గ్రామశాఖ అధ్యక్షుడు బింగి రమేష్, కటకం పెద్ద వెంకటేశం, బల్ల మురళి, బొమ్మ నరేష్,బింగి శివరాజ్, బింగి సత్యనారాయణ,బింగి గణేష్, శ్యామల, భాస్కర్,కటకం పాండు, వంగ వాసు, గుర్రం సిద్ధిములు, బొద్దులవెంకటేష్ కటకంశివ గోలి కిరణ్ పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

*తుర్కపల్లి, జనవరి 4 ప్రభాతవార్త*



తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలో గల విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో శనివారం మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్స్ కౌసల్య దశరథ దంపతులు, పాఠశాల పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయురాలను ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ప్రతిమ, ప్రిన్సిపల్ సకినాల వెంకటేశ్వర ప్రసాద్, ఉపాధ్యాయురాలు సంతోషి, రాధా, శిరీష, శైలజ, రాజేశ్వరి, లావణ్య, కల్పన, జకియా, విద్యార్థులు పాల్గొన్నారు

## టీఎస్ యుటిఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

*తుర్కపల్లి ,జనవరి 4 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో టీఎస్ యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ను ఎంఈఓ మాలతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ మండల అధ్యక్షుడు బిక్షమయ్య మాట్లాడుతూ ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగుల పట్ల కట్టిన వైఖరి కాకుండా సానుకూలంగా స్పందించి పరిష్కారమయ్యే సమస్యల మీద దృష్టి పెట్టి సమ్మెను విరమింపజేయాలని డిమాండ్ చేశారు. హైస్కూల్లో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయులను డిప్యూటేషన్ మీద కేజీబీవీలకు విధులు కేటాయిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను కూడా విరమించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలమణి, ఉపాధ్యాయులు ఇటిక్యాల మల్లేశం, శ్రీనివాస్ చారి, శ్రీనివాస్ రెడ్డి, వెంకన్న ,హరిత, తారకమ్మ, అశోక్ పాల్గొన్నారు

## మేడారంలో పదవ తరగతి విద్యార్థులకుఆల్పాహారంప్రారంభం

*నేరేడుచర్ల జనవరి 4 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలం మేడారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పదవ తరగతి విద్యార్థులకు వాసవి క్లబ్ డిస్టిక్ హెల్త్ క్యాంప్ చైర్మన్. మాజీ సోమప్ప ఆలయ కమిటీచైర్మన్ రాచకొం డశ్రీనివాసరావుజన్మదినోత్సవం సందర్భంగా ఆల్పాహారాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యనభసించే పదవ తరగతి విద్యార్థులకు ప్రతి సంవత్సరం అల్పాహారాన్ని అందించే భాగంలో భాగంగా నేడు రాచకొండ శ్రీనివాసరావు 10వేల రూపాయలు విరాళంగా ఇవ్వగా విద్యార్థులకు మూడు నెలలు అల్పాహారాన్ని అందించనున్నారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ మాజీ అధ్యక్షుడు కందిబండ శ్రీనివాసరావు కొత్త లక్ష్మణ్ ఊటుకూరు నటరాజు మాజీ కోశాధికారి ఉప్పల పుల్లయ్య కన్నెగుండ్ల వెంకటేశ్వర్లు.కట్ట పరశురాములుపాఠశాలప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు టీ నవ్య జి కవిత డి శ్రీనివాస్ కే గురువయ్య తదితరులు పాల్గొన్నారు. రాచకొండ శ్రీనివాసరావు జన్మదిన సందర్భంగా వాకింగ్ గ్రూప్ సభ్యులు. వాసవి వనిత క్లబ్బుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేయించారు

## బోరెడ్డి సంతోష్ రెడ్డి ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

*తుర్కపల్లి ,జనవరి 4 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండల కేంద్రంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పిఏ బోరెడ్డి సంతోష్ రెడ్డి తండ్రి బోరెడ్డి సంజీవరెడ్డి మరణించడంతో ఆయన కుటుంబాన్ని శనివారం ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బోరెడ్డి రాంరెడ్డి ,మాజీ ఎంపీటీసీలు తలారి శ్రీనివాస్, బానోతు భాస్కర్ నాయక్, మాజీ కోఆప్షన్ సభ్యుడు యాకూబ్, జర్నలిస్ట్ దుగ్యాల రవికుమార్ పాల్గొన్నారు

## బేగంపేటలో జిట్టా రామచంద్ర రెడ్డి వర్ధంతి సభ.

రాజపేట జనవరి 4 ప్రభాతవార్త.



రాజపేట మండలం బేగంపేట గ్రామంలో సిపిఐ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో శనివారం జిట్టా రామచంద్ర రెడ్డి 32వ వర్ధంతి సభ సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా సిపిఐ పార్టీ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం మాట్లాడుతూ దున్నేవారికి భూమి కావాలని పెట్టి చాకిరి పోవాలని భూ పోరాటాలు నిర్వహించి భూములు పంచిన చరిత్ర రామచంద్ర రెడ్డికి ఉన్నదని కొనియాడారు బేగంపేట గ్రామంలో భూమిని నిరుపేదలకు 216 సర్వే నెంబర్లు గల భూమిని పేదలకు పంచడం జరిగిందని, కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు అట్టి 216 నెంబర్ సర్వే భూమిని పేదల దగ్గర నుండి దొంగ పట్టాలు సూచించి మోసం చేయడం జరుగుతుందన్నారు. ఎంతోమంది పేదలకు వంచిన భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారాలు మోసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని తిరిగి భూమిని పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి మూల హరినాథ్ మాట్లాడుతూ ఇప్పటికైనా భూమిలేని నిరుపేదలకు భూములు పంచి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటిసి మండల కార్యదర్శి మూలపోచయ్య, ఒగ్గు కర్ణాకర్, చెడదీపు రామస్వామి, జె . వెంకటయ్య, మానుపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గజల ఎత్తు పెరిగిన మొక్కజొన్న చెట్టు

రాజపేట , జనవరి 4 ప్రభాతవార్త

రాజపేట మండలం చల్లూరు పరిసర గ్రామంలోని పుట్ట సత్యనారాయణ ఇంటి పెరటి లో ఆరు గజాల మొక్కజొన్న చెట్టు ఏపుగా పెరిగింది. దీంతో పాటు పది మొక్కజొన్న కంకులు ఉన్నాయి. ఈ వింతలు తెలుసుకున్న రైతులు గ్రామస్తులు, పరిసర ప్రాంతాల వారు తండోపతండాలుగా వచ్చి చూస్తూ ఆశ్చర్య0 చేశారు.

## రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటడం ఖాయం

రాజాపేట జనవరి 4 ప్రభాతవార్త



రాజపేటలో జరిగిన భారతీయ జనతా పార్టీ రాజపేట మండల నూతన అధ్యక్షుని కోసం అభిప్రాయ సేకరణ సమావేశంలో ముఖ్యఅతిథి నర్ల నర్సింగరావు శనివారం పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో రాజపేట మండలంలో అత్యధిక స్థానాలను బిజెపి గెలుస్తుంది అని అన్నారు. బిఆరెస్ కాంగ్రెస్ పార్టీలు తెలంగాణ రెండూ రాజపేట మండలానికి చేసింది ఏమి లేదని రాబోయే ఎన్నికల్లో బిజేపీని గెలిపిస్తే మండల అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. అనంతరం రాజపేట మండలంలో కొత్తగా ఎన్నికైన బూతు అధ్యక్షులను శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుని ఎన్నికల అధికారిగా బిజేపీ జిల్లా కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్, జిల్లా నాయకులు కానుగంటి శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు దాచేపల్లి రాజు,భూక్యా శ్రీనునాయక్, కుమ్మరి లక్ష్మణ్, రాజశేఖర్ రెడ్డి, గాండ్ల నర్సింగరావు, బూర్గు శేఖర్ రెడ్డి, మేకల రమేష్, బూర్గు రాణి, గవ్వల సిద్దేశ్వర్, మెండు భగవాన్ రెడ్డి, ఎర్రగోకుల వినోద్, బర్మ శ్రీశైలం, సాధనబోయిన శంకర్, బింగి శ్రీను, రాజం నగేష్, రంగ కరుణాకర్, నరేష్, శ్రీకాంత్, మాధవులు, శ్రీధర్, నవీన్, గణేష్, మధు, ఉపేందర్, బిరయ్యా, మరియు 40 బూతుల కొత్తగా ఎన్నికైన అధ్యక్షులు శక్తికేంద్ర ఇంచార్జిలు క్రియాశీల సభ్య లు పాల్గొన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి. జనవరి 0 4 ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శనివారంశాస్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి వ ఽట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే బెస్ట్ ఎంప్లాయి అవార్డ్ గ్రహీతకు సన్మానం

హుజూర్ నగర్ రూరల్, జనవరి4, ప్రభాతవార్త:



సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో "ఈ పంచాయతీ" కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న సాయిలక్ష్మి కి సావిత్రిబాయి పూలే బెస్ట్ ఎంప్లాయి అవార్డు దక్కింది. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఆమెకు దైవజ్ఞశర్మ మెమోంటో, ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శనివారం కార్యాలయ సిబ్బంది ఆమెకు సన్మానం చేసారు. ఉద్యోగంలో చేరి పది సంవత్సరాలు గా అంకిత భావంతో పనిచేయటంతో ఈ అవార్డు కు ఎంపికైందని ఎంపీడీవో లావణ్య తెలిపారు. కార్యక్రమములో పంచాయతీరాజ్ ఏఈఈ మోనిక, సూపరిండెంట్ జోగు శ్రీనివాస్ రెడ్డి, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ 12 వేల రూపాయలు ఇవ్వాలి

హుజూర్ నగర్ రూరల్, జనవరి4, ప్రభాతవార్త:

తెలంగాణా ప్రభుత్వం ప్రకటించిన వ్యవసాయ కూలీల భరోసా 12 వేల రూపాయల పథకం అర్హులైన పేదలందరికీ ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్ అన్నారు .శనివారం మండలంలోని లక్కవరం గ్రామంలో మాట్లాడుతూ గ్రామాల్లో వ్యవసాయపనులు దొరకక పది కిలోమీటర్లు దూరం వెళుతున్నారని చెప్పారు . 100 రోజుల ఉపాధి పని చేసిన జాబు కార్డుదారులను మాత్రమే ప్రభుత్వం కల్పించే వ్యవసాయ కూలీల భరోసా కు ఎంపిక చేయాలనుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో గంట సరిత, మామిడి నిర్మల ,సిద్ధం నాగలక్ష్మి, దార విజయమ్మ ,కాసారపు లక్ష్మమ్మ, షేక్ అమీదా ,గోపమ్మ ,విజయ, సుందరమ్మ ,లక్ష్మమ్మ ,సైదులు తదితరులు పాల్గొన్నారు.



## సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్‌ను మర్యాద పూర్వకంగా కలసిన ఏపీఏంలు


మాడుగులపల్లి, జనవరి 04 ప్రభాతవార్త:



మిర్యాలగూడ సబ్‌కలెక్టర్ నారాయన్ అమిత్ (ఐఎఎస్) ను శనివారం మిర్యాలగూడ డివిజన్ ఏపీఎంలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా, వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు పేద ప్రజలకు చేరువయ్యేలా కృషిచేయాలని, మహిళా సంఘాల సభ్యులకి మెరుగైన జీవనోపాధి అందేలా మంచి ఎంటర్ప్రైజెస్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాడ్గులపల్లి మండల ఏపీఎం బాషపాక చంద్రశేఖర్, మిర్యాలగూడ,ఏపీఎం లు కృష్ణమూర్తి, ఝాన్సీ,అడవిదేవులపల్లి ఏపీఎం శేషయ్య,దామరచర్ల ఏపీఎం దిలీప్ కుమార్,త్రిపురారం ఏపీఎం అశోక్ కుమార్, నిడుమనూర్ ఏపీఎం లక్ష్మీనారాయణ,అనుముల ఏపీఎం కలమ్మ, పెద్దవుర ఏపీఎం లలిత,తిర్మలగిరి సీసీ తంగమణి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని కేటాయించాలి

తుర్కపల్లి, జనవరి 4 ప్రభాతవార్త



రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని కేటాయించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు ధరావత్ జగన్ నాయక్ అన్నారు .శనివారం తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలో గల ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగంలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్న రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి కేటాయించకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు పెండింగులో ఉన్నటువంటి 8300 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చెయ్యాలని అన్నారు .రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఖాళీగా ఉన్నటువంటి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. తుర్కపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు లావుడియా వెంకటేష్, రామ్ చరణ్, అవినాష్, మనోజ్, శివ, అర్చన, మమతా, సోనీ, చైతన్య, కీర్తన ,ప్రవల్లిక పాల్గొన్నారు

## జాతీయ మానవ హక్కుల మండలి ఎన్జీఓ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా కాటిపల్లి రాజు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



జాతీయ మానవ హక్కుల మండలి ఎన్జీఓ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడిగా జమ్మికుంట పట్టణానికి చెందిన కాటిపల్లి రాజును నియమిస్తూ ఎన్‌హెచ్‌ఆర్‌సి (ఎన్జీఓ) జాతీయ అధ్యక్షులు అయిలినేని శ్రీనివాస రావు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కాటిపల్లి రాజు మాట ్లాడుతూ... తన నియామకానికి సహకరించిన మానవ హక్కుల మండలి ఎన్జీఓ జాతీయ అధ్యక్షులు అయిలినేని శ్రీనివాస్ రావు, రాష్ట్ర అధ్యక్షులు నక్క గంగారం, నార్త్ జోన్ అధ్యక్షులు కొరిపెల్లి ప్రశాంత్ లకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉన్న నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తానని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో మానవ హక్కుల పట్ల చైతన్యం, హక్కుల రక్షణ, సమాచార హక్కు చట్టం సద్వినియోగం చేస్తామని, హక్కుల ఉద్యమంలో ప్రతి ఒక్కరినీ భాగస్వామ్యం అయ్యేలా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తానని ఆయన తెలిపారు.